Published from Hyderabad, circulated to:Hyderabad, Nalgonda, Khammam, Rangareddy, Sangareddy, Warangal, Mbnr, Kurnool, Kadapa, Amaravathi,Krishna

PCW తెలుగు దినపత్రిక
PCW News Broadcasting PVT Ltd

హైదరాబాద్ సంపుటి : 03 సంచిక - 281 ఎడిటర్: నయీంపాషా పేజీలు - 08 రూ - 03/- సోమవారం 05 అక్టోబర్ 2026

### గుట్టల తవ్వకాలు.. ఆంధ్రాకు మట్టి తరలింపు.. రోడ్లు ధ్వంసం...!


3లో

### లివర్ వ్యాధులపై అప్రమత్తత అవసరం



3లో

# ఆసియా క్రీడలకు ఘన ముగింపు

- 85 పతకాలతో నాలుగో స్థానంలో భారత్



2లో

## ఉక్రెయిన్‌లో భారత ఫార్మా సంస్థపై
# రష్యా డ్రోన్ దాడి

- ఒకరి మృతి.. భారీగా దెబ్బతిన్న కుసుమ్ గ్రూప్ ఔషధ తయారీ కేంద్రం


2లో



## సూపర్ ఇంటెలిజెన్స్
# ఫోర్స్ ఏర్పాటు

**అమెరికా ఆధిపత్యమే లక్ష్యం.. ట్రంప్ కీలక నిర్ణయం**

**వాషింగ్టన్, అక్టోబర్ 04(పిసిడబ్ల్యూ న్యూస్):** కృత్రిమ మేధస్సు రంగంలో అమెరికా ఆధిపత్యాన్ని మరింత బలోపేతం చేసేందుకు అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక నిర్ణయం తీసుకున్నారు. 'సూపర్ ఇంటెలిజెన్స్ ఫోర్స్' పేరుతో ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు.

మిగతా2లో...

## ప్రకృతి సాగులో
# ఏపీ దేశానికే ఆదర్శం

**చంద్రబాబు ప్రోత్సాహం అభినందనీయం: కేంద్ర మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్**




**తెనాలి, అక్టోబర్ 04(పిసిడబ్ల్యూ న్యూస్):** ప్రకృతి వ్యవసాయంలో ఆంధ్రప్రదేశ్ దేశానికే ఆదర్శంగా నిలుస్తోందని కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్ ప్రశంసించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకృతి సాగును ప్రోత్సహిస్తున్న తీరు అభినందనీయమని అన్నారు. గుంటూరు జిల్లా బుర్రిపాలెంలో ముఖ్యమంత్రి చంద్రబాబుతో కలిసి రైతు జానకీరామ్‌కు చెందిన ప్రకృతి వ్యవసాయ క్షేత్రాన్ని కేంద్ర మంత్రి సందర్శించారు. ఎలాంటి రసాయన ఎరువులు, పురుగుమందులు వినియోగించకుండా సాగు చేస్తున్న పంటలను పరిశీలించారు. ప్రకృతి సాగు విధానం, పెట్టుబడి ఖర్చుల వివరాలను రైతును అడిగి తెలుసుకున్నారు. ఆంధ్రప్రదేశ్‌లో 50 లక్షల ఎకరాల్లో ప్రకృతి సాగు చేపట్టే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందని

మిగతా2లో...



## బడ్జెట్ అంచనాలకు దూరంగా
# తెలంగాణ రాబడులు

**● మూడేళ్లుగా అంచనాల కంటే తక్కువగా వాస్తవ వసూళ్లు**

**హైదరాబాద్, అక్టోబర్ 04(పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ ప్రభుత్వ ఆదాయ వసూళ్లు బడ్జెట్‌లో వేసుకున్న అంచనాలకు గణనీయంగా దూరంగా ఉంటున్నట్లు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గణాంకాలు వెల్లడిస్తున్నాయి. 202223 నుంచి 202425 వరకు వరుసగా మూడు ఆర్థిక సంవత్సరాల్లోనూ అంచనాల కంటే వాస్తవ రాబడులు

మిగతా2లో...

# ప్రజా సమస్యలపై బీజేపీ ప్రజాప్రతినిధులు విఫలం

- **● బీజేపీ ఎంపీలు, ఎమ్మెల్యేలు అసమర్థులు**
- **● బీజేపీ నేతలకు ప్రజా సమస్యలు పట్టవు**
- **● రాష్ట్ర ప్రయోజనాలను గాలికొదిలిన బీజేపీ ప్రజాప్రతినిధులు**
- **● బీజేపీ ఎంపీలు, ఎమ్మెల్యేలపై పీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్ ఫైర్**
- **● ప్రజల కోసం పనిచేయలేని బీజేపీ నేతలు**
- **● బీజేపీ ప్రజాప్రతినిధుల తీరుపై మహేశ్‌కుమార్ గౌడ్ ధ్వజం**



**హైదరాబాద్,అక్టోబర్ 04(పిసిడబ్ల్యూ న్యూస్):** బీజేపీ ఎంపీలు, ఎమ్మెల్యేలు ప్రజా సమస్యల పరిష్కారంలో పూర్తిగా విఫలమయ్యా రని పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ తీవ్రస్థాయిలో విమర్శించారు. రాష్ట్రానికి సంబంధించిన కీలక అంశాలపై కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించి నిధులు, అభివృద్ధి ప్రాజెక్టులు సాధించాల్సిన బాధ్యత బీజేపీ ప్రజాప్రతినిధులపై ఉందని, అయితే వారు ఆ బాధ్యతను విస్మరిస్తున్నారని ఆరోపించారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం కేంద్రంపై ఒత్తిడి తీసుకురావడంలో బీజేపీ ఎంపీలు, ఎమ్మెల్యేలు విఫలమయ్యారని ఆయన అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలు, రాష్ట్రానికి రావాల్సిన నిధులు, అభివృద్ధి పనులపై

మిగతా2లో...

## తెలంగాణలో శ్వేత విప్లవానికి
# అమూల్ ఊతం

**● రూ.400 కోట్లతో సాబర్ డెయిరీ ప్లాంట్.. 18 నెలల్లో పూర్తి చేస్తాం: కిషన్‌రెడ్డి**

**మెదక్, అక్టోబర్ 04(పిసిడబ్ల్యూ న్యూస్):** పాల ఉత్పత్తిలో భారత్ ప్రపంచంలోనే ముందంజలో ఉందని, తెలంగాణ కూడా శ్వేత విప్లవంలో కీలక పాత్ర పోషించాల్సిన అవసరం ఉందని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్‌రెడ్డి అన్నారు. మెదక్ జిల్లా తూప్రాన్ మండలం బ్రాహ్మణపల్లిలో అమూల్ సంస్థకు చెందిన సాబర్ డెయిరీ అత్యాధునిక పాల పరిశ్రమకు ఆయన భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా పాడి రైతులతో ముఖాముఖి నిర్వహించి పాడి రంగ అభివృద్ధి, సహకార వ్యవస్థ బలోపేతంపై మాట్లాడారు. **రూ. 400 కోట్లతో భారీ పరిశ్రమ**

మిగతా2లో...




## ఏపీలో గృహ నిర్మాణ రంగంలో
# నూతన శకం

**● 3 లక్షల ఇళ్ల నిర్మాణానికి శ్రీకారం..**

**3డీ కాంక్రీట్ ప్రింటింగ్‌తో కొత్త విధానం: పవన్ కల్యాణ్**



**గుంటూరు,అక్టోబర్ 04(పిసిడబ్ల్యూ న్యూస్):** ఆంధ్రప్రదేశ్‌లో గృహ నిర్మాణ రంగంలో నూతన, వినూత్న శకం ప్రారంభమైందని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. పేదలందరికీ సొంత ఇల్లు కల్పించాలనే లక్ష్యంలో భాగంగా ప్రధానమంత్రి ఆవాస్ యోజనగ్రామీణ్ 2.0 కింద రాష్ట్రంలో 3 లక్షల ఇళ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టడం కీలక ముందడుగని పేర్కొన్నారు. గుంటూరు జిల్లా బుర్రిపాలెంలో జరిగిన కార్యక్రమంలో ఈ గృహ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో గృహ నిర్మాణాన్ని మరింత వేగవంతం చేయడంతో పాటు నాణ్యతను పెంచేందుకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తున్నా మని పవన్ కల్యాణ్ తెలిపారు. దేశంలోనే తొలిసారిగా గ్రామీణ గృహ నిర్మాణంలో 3డీ కాంక్రీట్ ప్రింటింగ్ సాంకేతికతను ప్రయోగాత్మకంగా అమలు చేస్తున్నట్లు వెల్లడించారు. బుర్రిపాలెం, ఓబులనాయుడు పాలెం గ్రామాల్లో ఈ సాంకేతికతతో 177 ఇళ్లను నిర్మించనున్నట్లు తెలిపారు. **పది రోజుల్లో ఇల్లు నిర్మాణం** 3డీ కాంక్రీట్ ప్రింటింగ్ విధానంతో ఒక్కో ఇంటి నిర్మాణాన్ని సుమారు పది రోజుల్లోనే పూర్తి చేసే అవకాశం ఉంటుందని

మిగతా2లో...



## ఎస్ఎల్‌బీసీ పనుల్లో వేగం..
# 2028 జూన్ నాటికి నీటి లక్ష్యం

**- షియర్ జోన్‌ను దాటి ముందుకు సాగుతున్న టన్నెల్ పనులు: మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి**

**హైదరాబాద్,అక్టోబర్ 04(పిసిడబ్ల్యూ న్యూస్):** శ్రీశైలం లెఫ్ట్ బ్యాంక్ కెనాల్ (ఎస్ఎల్‌బీసీ) టన్నెల్ పనులను వేగవంతం చేసి నిర్ణీత గడువులోగా పూర్తి చేయడానికి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. టన్నెల్ నిర్మాణంలో అత్యంత క్లిష్టమైన ప్రాంతాలను అధిగమిస్తూ పనులు ముందుకు సాగుతున్నాయని చెప్పారు. 2028 జూన్ నాటికి ఎస్-ఎల్‌బీసీ ద్వారా నీటిని అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని వెల్లడించారు. టన్నెల్ నిర్మాణంలో ప్రమాదకరమైన షియర్ జోన్‌ను విజయవంతంగా దాటి తవ్వకాలు కొనసాగుతున్నాయని మంత్రి తెలిపారు. గత ఆరు నెలల కాలంలో సుమారు 700 మీటర్ల మేర టన్నెల్ పనులు పూర్తయ్యాయని పేర్కొన్నారు. భౌగోళిక పరిస్థితులు, గతంలో

మిగతా2లో...

# కులగణన కోసం ప్రజా ఉద్యమం

**- బీసీలకు జనాభా ప్రాతిపదికన హక్కులుద కల్పించాలి: మంత్రి పొన్నం ప్రభాకర్**



**హైదరాబాద్, అక్టోబర్ 04(పిసిడబ్ల్యూ న్యూస్):** దేశవ్యాప్తంగా కులగణన చేపట్టి బీసీలకు జనాభా ప్రాతిపదికన హక్కులు, అవకాశాలు కల్పించాలని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పిలుపునిచ్చారు. కులగణన కోసం ప్రజా ఉద్యమాన్ని మరింత

మిగతా2లో...

# తెలంగాణలో శ్వేత విప్లవానికి అమూల్ ఊతం

(మొదటి పేజీ తరువాయి)

తూప్రాన్‌లో సుమారు రూ.400 కోట్ల పెట్టుబడితో సాబర్ డెయిరీ ప్లాంట్ ఏర్పాటు చేస్తున్నట్లు కిషన్‌రెడ్డి తెలిపారు. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో నిర్మించనున్న ఈ పరిశ్రమను 18 నెలల్లో అందుబాటులోకి తీసుకురావాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు చెప్పారు. స్థానికంగా పాడి రైతుల నుంచి పాలను సేకరించి వాటికి విలువ జోడించడం ద్వారా రైతులకు మెరుగైన ఆదాయం లభించేలా ఈ పరిశ్రమ దోహదపడుతుందని వివరించారు. ప్లాంట్ ద్వారా పాలు, పెరుగు, మజ్జిగ, లస్సీ, పనీర్, ఐస్‌క్రీమ్, నెయ్యి తదితర పాల ఉత్పత్తులను తయారు చేయనున్నారు. పాలకు స్థానికంగానే విలువ జోడించి మార్కెటింగ్ చేయడం వల్ల పాడి రైతులకు మరింత మెరుగైన మార్కెట్ అవకాశాలు లభిస్తాయని అధికారులు తెలిపారు. **రైతులు సహకార సంఘాలుగా ఏర్పడాలి** గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి సహకార వ్యవస్థ ఎంతో కీలకమని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. గ్రామాల్లో రాజకీయ జోక్యంతో బలహీనపడిన సహకార సంఘాలను పునరుద్ధరించాల్సిన అవసరం ఉందన్నారు. రైతులంతా కలిసికట్టుగా పాల సహకార సంఘాలను ఏర్పాటు చేసుకుని తమ ఉత్పత్తులకు మెరుగైన ధరలు పొందాలని సూచించారు. మధ్యవర్తులపై ఆధారపడకుండా రైతులే సంఘాల ద్వారా పాలు సేకరించి, ప్రాసెసింగ్, మార్కెటింగ్ చేపట్టే విధంగా వ్యవస్థను బలోపేతం చేయాలని అన్నారు.

**తెలంగాణలో 1,525 కొత్త పాల సహకార సంఘాలు** దేశవ్యాప్తంగా శ్వేత విప్లవాన్ని మరింత ముందుకు తీసుకెళ్లేందుకు కేంద్ర ప్రభుత్వం చర్యలు చేపడుతోందని కేంద్ర మంత్రి తెలిపారు. 2029 నాటికి దేశంలో 75 వేల కొత్త పాల సహకార సంఘాలను ఏర్పాటు చేయాలన్న లక్ష్యంలో భాగంగా తెలంగాణలో 1,525 కొత్త సహకార సంఘాలను ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు వెల్లడించారు. వీటి ద్వారా పాడి రైతులకు మార్కెట్ అవకాశాలు పెరగడంతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు కూడా మెరుగుపడతాయని అన్నారు. **మహిళలు, యువతకు ఉపాధి అవకాశాలు** సాబర్ డెయిరీ ప్లాంట్ ఏర్పాటుతో స్థానిక యువతతో పాటు మహిళలకు పెద్ద ఎత్తున ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని కిషన్‌రెడ్డి తెలిపారు. పాడి పరిశ్రమ ద్వారా రైతులకు వ్యవసాయంతో పాటు అదనపు ఆదాయ మార్గం ఏర్పడుతుందని చెప్పారు. మహిళా సంఘాలు బ్యాంకుల ద్వారా రుణాలు తీసుకుని పశువులను కొనుగోలు చేసి పాల ఉత్పత్తిని పెంచుకోవచ్చని సూచించారు. దీనివల్ల మహిళల ఆర్థిక స్వావలంబనకు కూడా తోడ్పాటు అందుతుందని పేర్కొన్నారు.

**పరిశ్రమలకు పూర్తి సహకారం** తెలంగాణలో పరిశ్రమల ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు. పాడి రైతుల ఆదాయాన్ని పెంచడంతో పాటు గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడంలో డెయిరీ పరిశ్రమలు కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. అమూల్ సంస్థకు తెలంగాణలో మంచి అవకాశాలు ఉన్నాయని, పాడి రైతులకు ప్రయోజనం చేకూరేలా ప్రభుత్వం అవసరమైన సహకారం అందిస్తుందని స్పష్టం చేశారు. సాబర్ డెయిరీ ప్లాంట్ ఏర్పాటుతో మెదక్ జిల్లాలో పాడి రంగానికి కొత్త ఊపు వస్తుందని, రైతుల ఆదాయం పెరగడంతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు విస్తరిస్తాయని ప్రజాప్రతినిధులు, అధికా రులు ఆశాభావం వ్యక్తం చేశారు. తెలంగాణలో శ్వేత విప్లవాన్ని మరింత బలోపేతం చేయడంలో ఈ పరిశ్రమ కీలక మైలురాయిగా నిలుస్తుందని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు.

# ఏపీలో గృహ నిర్మాణ రంగంలో నూతన శకం

(మొదటి పేజీ తరువాయి)

పవన్ కల్యాణ్ తెలిపారు. ఈ సాంకేతికత ద్వారా నిర్మాణ సమయం తగ్గడంతో పాటు నిర్మాణ వ్యర్థాలు కూడా తగ్గుతాయని చెప్పారు. నాణ్యత, నిర్మాణ సామర్థ్యం మరింత మెరుగుపడుతాయని వివరించారు. ప్రయోగాత్మక ప్రాజెక్టు విజయవంతమైతే ఆధునిక సాంకేతికతను మరింత విస్తృతంగా వినియోగించే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. **పేద కుటుంబాలకు గౌరవప్రదమైన నివాసం**ప్రతి పేద కుటుంబానికి గౌరవప్రదమైన శాశ్వత నివాసం కల్పించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని ఉప ముఖ్యమంత్రి అన్నారు. ప్రతి కుటుంబానికి సొంత ఇల్లు ఉండాలనే లక్ష్యంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో పనిచేస్తున్నాయని తెలిపారు. గృహ నిర్మాణ కార్యక్రమాలను వేగవంతం చేస్తూ సాంకేతికతను విస్తృతంగా ఉపయోగించుకోవడం ద్వారా గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి బలమైన పునాది వేస్తున్నామని చెప్పారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో పేదల కోసం చేపడుతున్న గృహ నిర్మాణ కార్యక్రమాలకు పవన్ కల్యాణ్ కృతజ్ఞతలు తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌కు కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సహకారంతో గ్రామీణ గృహ నిర్మాణంలో మరిన్ని వినూత్న విధానాలను అమలు చేయగలుగుతున్నామని పేర్కొన్నారు. కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్‌కు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.

**నిర్మాణంలో సాంకేతికతకు ప్రాధాన్యం**కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో గృహ నిర్మాణ కార్యక్రమాలను వేగంగా ముందుకు తీసుకెళ్తోందని పవన్ కల్యాణ్ తెలిపారు. సాంకేతికతతో విస్తృతిని, నాణ్యతతో వేగాన్ని, వినూత్న విధానాలతో సంక్షేమాన్ని మేళవిస్తున్నామని చెప్పారు. గ్రామీణ ప్రాంతాల్లో పేదల ఇళ్ల నిర్మాణంతో పాటు మౌలిక వసతుల అభివృద్ధికి కూడా ప్రాధాన్యం ఇస్తున్నామని పేర్కొన్నారు. 3డీ కాంక్రీట్ ప్రింటింగ్ ద్వారా నిర్మించే ఇళ్లకు తక్కువ సమయంలో నిర్మాణం పూర్తవడంతో పాటు శ్రమ, నిర్మాణ వ్యయం, వ్యర్థాలు తగ్గే అవకాశం ఉందని అధికారులు తెలిపారు.

గుంటూరు జిల్లాలో చేపడుతున్న ప్రయోగాత్మక ప్రాజెక్టును ఆరు నెలల్లో పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు కేంద్ర మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్ తెలిపారు.

**గ్రామీణ ఏపీ అభివృద్ధికి కొత్త పునాది** పేదల సొంతింటి కలను సాకారం చేయడంతో పాటు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని గ్రామీణ ప్రాంతాలకు తీసుకురావడం ద్వారా ఆంధ్రప్రదేశ్ గృహ నిర్మాణ రంగంలో కొత్త దిశగా అడుగులు వేస్తోందని పవన్ కల్యాణ్ అన్నారు. ప్రతి కుటుంబానికి ఒక నీడ, ప్రతి ఇంటి నిర్మాణంలో ఆధునిక సాంకేతికత, గ్రామీణ ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి బలమైన పునాది అనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందని స్పష్టం చేశారు.

# ఎస్ఎల్‌బీసీ పనుల్లో వేగం.. 2028 జూన్ నాటికి నీటి లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)

ఎదురైన సాంకేతిక సమస్యలు, పనుల్లో ఏర్పడిన అంతరాయాలను అధిగమిస్తూ నిర్మాణాన్ని ముందుకు తీసుకెళ్తున్నామని వివరించారు. మొత్తం 43.968 కిలోమీటర్ల ప్రధాన టన్నెల్‌లో ఇప్పటికే సుమారు 79 శాతం పనులు పూర్తయ్యాయని మంత్రి తెలిపారు. ఇంకా 9.1 కిలోమీటర్ల మేర పనులు మిగిలి ఉన్నాయని చెప్పారు. మిగిలిన పనులను కూడా వేగంగా పూర్తి చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. పనుల పురోగతిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ అధికారులు, ఇంజినీర్లకు తగిన సూచనలు చేస్తున్నట్లు తెలిపారు.

ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టు పూర్తయితే నల్లగొండతో పాటు పరిసర ప్రాంతాల్లో సాగు, తాగునీటి అవసరాలకు ఎంతో ప్రయోజనం కలుగుతుందని మంత్రి పేర్కొన్నారు. ప్రాజెక్టు ద్వారా 30 టీఎంసీలకు పైగా నీటిని అందించే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు.

కరువు ప్రభావిత ప్రాంతాలకు సాగునీరు అందించడంతో పాటు భూగర్భ జలాల పెంపునకు కూడా ప్రాజెక్టు దోహదపడుతుందని చెప్పారు. టన్నెల్ పనుల్లో భద్రతకు అత్యధిక ప్రాధాన్యం ఇస్తున్నామని ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. సాంకేతిక నిపుణుల సూచనల మేరకు ఆధునిక పద్ధతులను వినియోగిస్తూ పనులు చేపడుతున్నట్లు వివరించారు. నిర్మాణ సమయంలో కార్మికులు, ఇంజినీర్ల భద్రత విషయంలో ఎలాంటి రాజీ ఉండదని స్పష్టం చేశారు. ఎస్ఎల్‌బీసీ పనులు పూర్తయిన తర్వాత ఈ ప్రాంత రైతులకు సాగునీటి లభ్యత మరింత మెరుగుపడుతుందని మంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రాజెక్టును నిర్ణీత గడువులోగా పూర్తి చేసి ప్రజలకు, రైతులకు ప్రయోజనం చేకూర్చేలా ప్రభుత్వం కట్టుబడి ఉందని ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తెలిపారు.

# వెయ్యి రోజులు దాటినా ఆరు గ్యారెంటీలు అమలు కాలేదు

## • కాంగ్రెస్ ప్రభుత్వంపై హరీశ్‌రావు తీవ్ర విమర్శలు..

## మైనారిటీల సంక్షేమంపై నిలదీత



**సిద్దిపేట జిల్లా,అక్టోబర్ 04(పిసిడబ్ల్యూ న్యూస్):** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి వెయ్యి రోజులు దాటినా ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయలేదని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు తీవ్రంగా విమర్శించారు. ఆరు గ్యారెంటీల అమలుపై ప్రభుత్వం ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. వంద రోజుల్లో హామీలను అమలు చేస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజులు దాటినా వాటిని ఎందుకు నెరవేర్చడం లేదని ప్రశ్నించారు. గజ్వేల్‌లో నిర్వహించిన తెలంగాణ తురక కాశ సంక్షేమ కార్యక్రమంలో పాల్గొన్న హరీశ్‌రావు 90 మంది కాశ కార్మికులకు రాతి కోత యంత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మైనారిటీలకు ప్రతి సంవత్సరం రూ.4 వేల కోట్ల బడ్జెట్ కేటాయిస్తామని కాంగ్రెస్ ఎన్నికల సమయంలో హామీ ఇచ్చిందని గుర్తుచేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం మైనారిటీల సంక్షేమానికి రూ.1,800 కోట్ల వరకు ఖర్చు చేసిందని, ప్రస్తుత ప్రభుత్వం కేటాయింపులు, ఖర్చులను తగ్గించిందని ఆరోపించారు. **మైనారిటీ సంక్షేమంపై ప్రశ్నలు** మైనారిటీ గురుకులాల నిర్వహణ సక్రమంగా లేదని హరీశ్‌రావు ఆరోపించారు. విద్యార్థుల సంఖ్య తగ్గుతోందని, విదేశీ విద్య కోసం మైనారిటీ విద్యార్థులకు అందాల్సిన ఉపకార వేతనాలు సకాలంలో అందడం లేదని అన్నారు. మైనారిటీ కార్పొరేషన్ ఉద్యోగులకు నెలలుగా, ఉర్దూ అకాడమీ ఉద్యోగులకు ఏడాదిగా జీతాలు అందడం లేదని ఆయన పేర్కొన్నారు. మైనారిటీ సంక్షేమంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టాలని డిమాండ్ చేశారు.

# కరవుతో తెలంగాణ అల్లాడుతోంది.. ప్రభుత్వం వెంటనే స్పందించాలి

## • కరువు మండలాలను ప్రకటించి రైతులను ఆదుకోవాలి: కవిత



**హైదరాబాద్,అక్టోబర్ 04(పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణలో కరవు పరిస్థితులు తీవ్రంగా ఉన్నాయని తెలంగాణ రక్షణ సేన అధ్యక్షు రాలు కవిత ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో వర్షాభావ పరిస్థితులతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, పంటలు ఎండిపోతున్నా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవడం లేదని విమర్శించారు. తక్షణమే కరువు మండలాలను ప్రకటించి రైతులకు అవసరమైన సహాయం అందించాలని కవిత డిమాండ్ చేశారు. ప్రత్యేక మంత్రివర్గ సమావేశం నిర్వహించి కరవు పరిస్థితులపై సమగ్రంగా చర్చించాలని కోరారు. భూగర్భ జలాలు పడిపోవడంతో సాగు, తాగునీటి సమస్యలు తీవ్రతరం అవుతున్నాయని పేర్కొన్నారు. కృష్ణా జలాల వినియోగం, సాగునీటి ప్రాజెక్టులపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని ఆమె సూచించారు. నార్లాపూర్ రిజర్వాయర్ పనులను పూర్తి చేసి ఉంటే ఈ పరిస్థితుల్లో రైతులకు, భూగర్భ జలాల పెంపునకు ప్రయోజనం కలిగేదని కవిత పేర్కొన్నారు.

# ఆసియా క్రీడలకు ఘన ముగింపు

**నాగోయా,అక్టోబర్ 04(పిసిడబ్ల్యూ న్యూస్):** జపాన్‌లోని ఐచినాగోయాలో సెప్టెంబర్ 19 నుంచి అక్టోబర్ 4 వరకు జరిగిన 20వ ఆసియా క్రీడలు ఆదివారం ఘనంగా ముగిశాయి. నాగోయా సిటీ మిజుహో పార్క్ అథ్లెటిక్ స్టేడియంలో నిర్వహించిన ముగింపు వేడుకల్లో క్రీడాకారుల పరేడ్, సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ క్రీడల్లో భారత క్రీడాకారులు అద్భుత ప్రదర్శన కనబరిచి మొత్తం 85 పతకాలు సాధించారు. ఇందులో 21 స్వర్ణాలు, 27 రజతాలు, 37 కాంస్య పతకాలు ఉన్నాయి. దీంతో పతకాల పట్టికలో భారత్ నాలుగో స్థానంలో నిలిచింది. షూటింగ్, అథ్లెటిక్స్, బాక్సింగ్, హాకీ, ఆర్చరీ, రెజ్లింగ్ తదితర క్రీడాంశాల్లో భారత క్రీడాకారులు సత్తా చాటారు. ముగింపు వేడుకల్లో తదుపరి ఆసియా క్రీడల ఆతిథ్య బాధ్యతలను ఖతార్‌కు అప్పగించారు. 2030లో 21వ ఆసియా క్రీడలు దోహాలో జరగనున్నాయి. క్రీడాస్ఫూర్తి, అద్భుత ప్రదర్శనలతో సాగిన ఐచినాగోయా ఆసియా క్రీడలు ఘనంగా ముగిశాయి.

# ఉక్రెయిన్‌లో భారత ఫార్మా సంస్థపై రష్యా డ్రోన్ దాడి

**సుమీ, అక్టోబర్ 04(పిసిడబ్ల్యూ న్యూస్):** ఉక్రెయిన్‌లోని సుమీ ప్రాంతంలో భారత మూలాలున్న కుసుమ్ గ్రూప్‌కు చెందిన ఔషధ తయారీ కేంద్రంపై రష్యా డ్రోన్లు దాడి చేశాయి. ఈ ఘటనలో ఒకరు మృతి చెందగా, పలువురు గాయపడినట్లు సమాచారం. డ్రోన్ దాడిలో ఫార్మా సంస్థ ప్రధాన భవనం భారీగా దెబ్బతిన్నట్లు అంతర్జాతీయ వార్తా సంస్థలు వెల్లడించాయి. ఈ దాడిని ఉక్రెయిన్ అధ్యక్షుడు వొలోదిమిర్ జెలెన్స్కీ తీవ్రంగా ఖండించారు. సైనిక స్థావరం కాని ఔషధ సంస్థను లక్ష్యంగా చేసుకోవడం దారుణమని పేర్కొన్నారు. ఔషధాలు, వైద్య సామగ్రి నిల్వ చేసే కేంద్రంపై దాడి జరగడంతో తీవ్ర నష్టం వాటిల్లిందని ఉక్రెయిన్ అధికారులు తెలిపారు. కుసుమ్ గ్రూప్ 1994లో భారతదేశం నుంచి ఉక్రెయిన్‌కు ఔషధాల ఎగుమతులతో కార్యకలాపాలు ప్రారంభించింది. 2009లో సుమీలో ఔషధ తయారీ కేంద్రాన్ని ఏర్పాటు చేసింది. తాజా దాడితో సంస్థకు భారీ ఆస్తి నష్టం వాటిల్లినట్లు సమాచారం. నష్టం విలువ కనీసం రూ.400 కోట్ల వరకు ఉండొచ్చని అంచనాలు వెలువడ్డాయి.

# సూపర్ ఇంటెలిజెన్స్ ఫోర్స్ ఏర్పాటు

(మొదటి పేజీ తరువాయి)

ప్రపంచవ్యాప్తంగా వేగంగా అభివృద్ధి చెందుతున్న అత్యాధునిక కృత్రిమ మేధస్సు సాంకేతికతలో అమెరికా ముందంజలో ఉండేలా ఈ బృందం పనిచేయనుంది. ఈ ప్రత్యేక బృందానికి నేషనల్ ఇంటెలిజెన్స్ డైరెక్టర్ జే క్లేటన్ నేతృత్వం వహించనున్నారు. ఫెడరల్ ట్రేడ్ కమిషన్ చైర్మన్ ఆండ్రూ ఫెర్గూసన్, రక్షణ శాఖకు చెందిన ఉన్నతాధికారులు సహా పలువురు ఇందులో కీలక బాధ్యతలు చేపట్టనున్నారు. ఈ బృందం నేరుగా అధ్యక్షుడు ట్రంప్, వైట్‌హౌస్ చీఫ్ ఆఫ్ స్టాఫ్‌కు నివేదించనుంది. ప్రపంచ సూపర్ ఇంటెలిజెన్స్ రంగంలో అమెరికా నాయకత్వాన్ని కొనసాగించడం, సాంకేతికతను ప్రజల ప్రయోజనాలకు ఉపయోగించడం ఈ బృందం ప్రధాన లక్ష్యమని ట్రంప్ తెలిపారు. కృత్రిమ మేధస్సు అభివృద్ధిలో చైనాతో పోటీ నేపథ్యంలో ఈ నిర్ణయం ప్రాధాన్యత సంతరించుకుంది. జాతీయ భద్రత, ఆర్థికాభివృద్ధి, సాంకేతిక పురోగతికి అనుగుణంగా వ్యూహాలను రూపొందించడంపై బృందం దృష్టి పెట్టనుంది.

# ప్రకృతి సాగులో ఏపీ దేశానికే ఆదర్శం

(మొదటి పేజీ తరువాయి)

చౌహాన్ తెలిపారు. బీజామృతం, జీవామృతం వంటి సహజ పద్ధతులతో సాగు చేయడం వల్ల భూసారం పెరగడంతో పాటు ప్రజలకు ఆరోగ్యకరమైన ఆహారం అందుతుందని పేర్కొన్నారు. ప్రకృతి సాగును ప్రోత్సహించడం ప్రధాని నరేంద్ర మోదీ లక్ష్యాల్లో భాగమని తెలిపారు. ప్రకృతి పద్ధతిలో ఎకరా వరి సాగుకు సుమారు రూ.7 వేలు మాత్రమే ఖర్చవుతోందని రైతు జానకీరామ్ తెలిపారు. రసాయన ఎరువులతో సాగు చేస్తే దాదాపు రూ.25 వేల వరకు ఖర్చవుతుందని వివరించారు. ప్రకృతి సాగుతో పెట్టుబడి ఖర్చులు తగ్గడంతో పాటు పంటలకు మార్కెట్‌లో మంచి ధర లభిస్తోందని చెప్పారు.

# బడ్జెట్ అంచనాలకు దూరంగా తెలంగాణ రాబడులు

(మొదటి పేజీ తరువాయి)

తక్కువగా నమోదయ్యాయి. 202223లో ప్రభుత్వం రూ.1.93 లక్షల కోట్ల రాబడిని అంచనా వేయగా.. వాస్తవంగా రూ.1.59 లక్షల కోట్లు మాత్రమే సమకూరాయి. 202324లో రూ.2.16 లక్షల కోట్ల అంచనాకు గాను రూ.1.69 లక్షల కోట్లు, 202425లో రూ.2.21 లక్షల కోట్ల అంచనాకు గాను రూ.1.67 లక్షల కోట్ల రాబడి మాత్రమే నమోదైంది. ప్రధానంగా కేంద్రం నుంచి వచ్చే గ్రాంట్లు, సహాయ నిధులు, అలాగే పన్నేతర ఆదాయాల్లో అంచనాలువాస్తవ వసూళ్ల మధ్య భారీ వ్యత్యాసం కనిపించింది. 202425లో గ్రాంట్ల రూపంలో రూ.21,636 కోట్ల రాబడిని అంచ నా వేయగా.. రూ.7,913 కోట్లు మాత్రమే వసూలయ్యాయి. పన్నేతర ఆదాయంలోనూ అంచనా లకు అనుగుణంగా వసూళ్లు జరగలేదు. వరుసగా అంచనాలు, వాస్తవ రాబడుల మధ్య వ్యత్యాసం కొనసాగడం రాష్ట్ర ఆర్థిక నిర్వహణపై ప్రభావం చూపే అంశంగా మారింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి కూడా తెలంగాణ ప్రభుత్వం రూ.2.41 లక్షల కోట్ల రెవెన్యూ రాబడిని అంచనా వేసింది.

# ప్రజా సమస్యలపై బీజేపీ ప్రజాప్రతినిధులు విఫలం

(మొదటి పేజీ తరువాయి)

బీజేపీ నాయకులు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రజా సమస్యలపై మాట్లాడకుండా రాజకీయ విమర్శలకే పరిమితం కావడం సరికాదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమం, అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తూ ముందుకు సాగుతోందని మహేశ్‌కుమార్ గౌడ్ తెలిపారు. ప్రజా సమస్యలను పరిష్కరించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. బీజేపీ నేతల తీరును ప్రజలు గమనిస్తున్నారని, సరైన సమయంలో ప్రజలే తగిన సమాధానం చెబుతారని అన్నారు.

# కులగణన కోసం ప్రజా ఉద్యమం

(మొదటి పేజీ తరువాయి)

విస్తృతం చేయాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. హైదరాబాద్‌లో నిర్వహించిన బీసీల బహిరంగ సభలో మంత్రి పాల్గొని మాట్లాడారు. తెలంగాణలో ఇప్పటికే సమగ్ర సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే నిర్వహించి వివరాలను సేకరించామని పొన్నం ప్రభాకర్ తెలిపారు. దేశవ్యాప్తంగా కూడా బీసీల జనాభాను శాస్త్రీయంగా లెక్కిస్తేనే వారికి విద్య, ఉద్యోగాలు, రిజర్వేషన్లు, రాజకీయ ప్రాతినిధ్యంలో సముచిత అవకాశాలు కల్పించేందుకు వీలుంటుందని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం చేపట్టనున్న జనగణనలో బీసీ, ఓబీసీలకు ప్రత్యేకంగా కాలమ్ ఏర్పాటు చేయాలని తెలంగాణ ప్రభుత్వం ఇప్పటికే కోరిందని మంత్రి తెలిపారు. గతంలో సరైన కుల వివరాల నమోదు లేకపోవడంతో సేకరించిన సమాచారం ఉపయోగపడని పరిస్థితి ఏర్పడిందని, భవిష్యత్‌లో అలాంటి సమస్యలు రాకుండా శాస్త్రీయ పద్ధతిలో కులాల వారీగా జనాభాను నమోదు చేయాల్సిన అవసరం ఉందన్నారు. బీసీల హక్కుల కోసం ప్రజలు, బీసీ సంఘాలు, ప్రజాప్రతినిధులు కలిసి ఉద్యమాన్ని బలోపేతం చేయాలని పొన్నం ప్రభాకర్ పిలుపునిచ్చారు. జనాభా లెక్కలు స్పష్టంగా ఉంటేనే సామాజిక న్యాయం, సమాన అవకాశాలు, సంక్షేమ విధానాలను సమర్థంగా అమలు చేయగలమని ఆయన పేర్కొన్నారు.

# లివర్ వ్యాధులపై అప్రమత్తత అవసరం

**• ఫ్యాటీ లివర్, హెపటైటిస్‌తో క్యాన్సర్ ప్రమాదం.. ముందస్తు పరీక్షలతో ప్రాణాలు కాపాడుకోవచ్చు**




**హనుమకొండ,అక్టోబర్ 04(పిసిడబ్ల్యూ న్యూస్):** ప్రపంచవ్యాప్తంగా పెరుగుతున్న క్యాన్సర్లలో లివర్ క్యాన్సర్ కూడా ఒకటిగా మారుతోందని యశోద హాస్పిటల్స్ హైటెక్ సిటీకి చెందిన క్లినికల్ డైరెక్టర్, సీనియర్ కన్సల్టెంట్ మెడికల్ గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్, లివర్ వ్యాధుల నిపుణుడు డాక్టర్ నవీన్ పోలవరపు, ప్యాంక్రియాస్ నిపుణుడు డాక్టర్ కృష్ణ భరద్వాజ్ తెలిపారు. హనుమకొండలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు లివర్, ప్యాంక్రియాస్ వ్యాధులపై అవగాహన కల్పించారు.డాక్టర్ నవీన్ పోలవరపు మాట్లాడుతూ ఫ్యాటీ లివర్, హెపటైటిస్-బి, హెపటైటిస్-సి వైరస్‌లను 'నిశ్శబ్ద హంతకులు'గా పేర్కొన్నారు. అధిక మద్యపానం వల్ల లివర్ తీవ్రంగా దెబ్బతింటుందని, వ్యాధి ముదిరే వరకు స్పష్టమైన లక్షణాలు కనిపించకపోవడంతో చాలామందికి సమస్య గుర్తించబడటం లేదన్నారు. కాళ్ల వాపు, పొట్ట ఉబ్బరం వంటి లక్షణాలు ఆలస్యంగా కనిపించే అవకాశం ఉందని తెలిపారు.క్రమం తప్పకుండా రక్తపరీక్షలు, అల్ట్రాసౌండ్ స్కానింగ్ చేయించుకోవడం ద్వారా వ్యాధులను ముందుగానే గుర్తించవచ్చని సూచించారు. అవసరమైన వ్యాక్సినేషన్, వైద్యుల సూచనల మేరకు సరైన చికిత్స తీసుకోవడంతో సమస్య తీవ్రతను తగ్గించవచ్చన్నారు. కొలెస్ట్రాల్, మధుమేహం వంటి సమస్యలను నియంత్రణలో ఉంచుకోవడంతో పాటు మద్యపానాన్ని నివారించడం లేదా తగ్గించడం ద్వారా లివర్, ప్యాంక్రియాస్ ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని తెలిపారు.డాక్టర్ కృష్ణ భరద్వాజ్ మాట్లాడుతూ అనారోగ్యకరమైన ఆహారపు అలవాట్లతో జీర్ణకోశ సమస్యలు పెరుగుతున్నాయని తెలిపారు. మలవిసర్జనలో మార్పులు, రక్తస్రావం, పొట్ట ఉబ్బరం వంటి లక్షణాలు రెండు వారాలకు మించి కొనసాగితే వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచించారు. కొలనోస్కోపీ ద్వారా పేగుల్లో ఏర్పడే పాలిప్స్‌ను తొలిదశలోనే గుర్తించి తొలగించడం వల్ల పెద్దపేగు క్యాన్సర్ ముప్పును తగ్గించవచ్చని వివరించారు. హెపటైటిస్ నిర్మూలనకు ప్రపంచ ఆరోగ్య సంస్థ 2030 లక్ష్యంగా చర్యలు చేపడుతోందని తెలిపారు. కార్యక్రమంలో యశోద హాస్పిటల్స్ సిబ్బంది విజయ్‌కుమార్, అనుదీప్ తదితరులు పాల్గొన్నారు.

# కష్టకాలంలో బిక్షపతి కుటుంబానికి ఆటో యూనియన్ ఆపన్నహస్తం

**• 10 వేల నగదు, 50 కిలోల బియ్యం అందజేత**



**మల్లంపల్లి, అక్టోబర్ 4 (పీసీడబ్ల్యూ న్యూస్):**కష్టాల్లో ఉన్న తమ సహచర కుటుంబానికి అండగా నిలిచి శ్రీ చైతన్య ఆటో యూనియన్‌మల్లంపల్లి ఆటో యూనియన్ సభ్యులు మానవత్వాన్ని చాటుకున్నారు. యూనియన్‌కు చెందిన మెకానిక్ బిక్షపతి కుటుంబం ఆర్థిక ఇబ్బందుల్లో ఉందని తెలుసుకున్న సభ్యులు తమ వంతు సహాయంగా రూ.10 వేల నగదుతో పాటు 50 కిలోల బియ్యాన్ని అందజేశారు.ఈ సందర్భంగా యూనియన్ సభ్యులు మాట్లాడుతూ.. సభ్యులంతా ఒక కుటుంబంలా కలిసిమెలిసి ఉంటామని, ఎవరి కుటుంబానికైనా ఆపద వచ్చినప్పుడు తమకు తోచిన విధంగా అండగా నిలుస్తామని తెలిపారు. కష్టకాలంలో తోటి సభ్యుడికి సహాయం చేయడం ప్రతి ఒక్కరి బాధ్యతగా భావిస్తున్నామని పేర్కొన్నారు.నగదు, నిత్యావసర సరుకులు అందించడం ద్వారా బిక్షపతి కుటుంబానికి కొంతమేర భరోసా కల్పించాలనే ఉద్దేశంతో ఈ సహాయం చేసినట్లు తెలిపారు. యూనియన్ సభ్యుల సేవాభావాన్ని పలువురు అభినందించారు.ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు మంద కుమార్, కొంగరి నరేందర్, మంద కొమ్మాలు, కోయిల శ్రీనివాస్, ఎంపెల్లి ఎల్లయ్య, ప్రస్తుత అధ్యక్షులు భాషబోయిన సురేష్, ఉపాధ్యక్షులు కొంగరి రమేష్, సలహాదారులు మహ్మద్ ఆఫ్రిద్, ఎండీ అజ్జి, ఎండీ రాజు, ఎండీ షఫీ, కతోజు మురళి, రాపర్తి అనిల్, వరికిల శివాజీ, ఎండీ యాకూబ్ పాషా, జోగు శీను, అందే రాజు తదితరులు పాల్గొన్నారు.

# గుట్టల తవ్వకాలు.. ఆంధ్రాకు మట్టి తరలింపు.. రోడ్లు ధ్వంసం...!







**వందలాది టిప్పర్ల రాకపోకలు.. అనుమతులపై స్పష్టత కరువు.. అధికారుల నిర్లక్ష్యంపై గ్రామస్థుల ఆందోళన**



**కల్లూరు, అక్టోబర్ 4 (పిసిడబ్ల్యూ న్యూస్) :**కల్లూరు మండల పరిధిలోని వెన్నవల్లి గ్రామంలో గుట్టల తవ్వకాలు, మట్టి తరలింపు వ్యవహారం మరోసారి చర్చనీయాంశంగా మారింది. గుట్టల నుంచి పెద్దఎత్తున మట్టిని టిప్పర్ల ద్వారా ఆంధ్రప్రదేశ్ వైపు తరలిస్తున్నప్పటికీ సంబంధిత అధికారులు తగిన చర్యలు తీసుకోవడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.గుట్టల నుంచి భారీగా మట్టి తరలించడం వల్ల ఇప్పటికే గ్రామ పరిధిలోని పలుచోట్ల రహదారులు పూర్తిగా దెబ్బతిన్నాయని, టిప్పర్ల రాకపోకలతో రోడ్లు గుంతలమయమై ప్రజలు నడవడానికి కూడా ఇబ్బందులు పడుతున్నారని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మట్టి తరలింపునకు సంబంధించి తహసీల్దార్ అనుమతి ఇవ్వలేదని కొందరు అధికారులు చెబుతున్నట్లు సమాచారం. మరోవైపు గ్రామపంచాయతీ అధికారిని ఫోన్‌లో వివరణ కోరగా, “అది వారి పట్టా భూమి.. వారికి అనుమతులు ఉన్నాయి” అని చెప్పినట్లు తెలుస్తోంది. అయితే ఆ అనుమతులు ఏ మేరకు ఉన్నాయి? ఎంత పరిమాణంలో మట్టి తరలించేందుకు అనుమతి ఇచ్చారు? ఏ శాఖ నుంచి అనుమతులు పొందారు? అనే విషయాలపై స్పష్టత రావాల్సి ఉంది.గతంలోనే గుట్టలో మట్టి తవ్వకాల సమయంలో ప్రమాదం చోటుచేసుకున్న ఘటనపై వార్తలు వచ్చిన నేపథ్యంలో, ప్రస్తుతం కూడా పెద్దఎత్తున తవ్వకాలు, మట్టి రవాణా కొనసాగుతుండటంపై స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.పట్టా భూమి అయినప్పటికీ గుట్ట తవ్వకాలు, మట్టి తరలింపు, భారీ వాహనాల రాకపోకలకు సంబంధించి వర్తించే నిబంధనలు, పర్యావరణ అనుమతులు, రవాణా అనుమతులు, రహదారి నష్టానికి బాధ్యత వంటి అంశాలను సంబంధిత అధికారులు పరిశీలించాల్సిన అవసరం ఉందని గ్రామస్థులు కోరుతున్నారు.ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్‌కు పెద్దఎత్తున మట్టి తరలిస్తున్న టిప్పర్ల కారణంగా దెబ్బతిన్న రహదారులకు మరమ్మతులు ఎవరు చేయాలి? అనుమతులు ఏ శాఖ నుంచి పొందారు? అనుమతించిన పరిమాణం కంటే ఎక్కువగా మట్టి తరలిస్తున్నారా? అనే అంశాలపై అధికారులు స్పష్టమైన వివరణ ఇవ్వాలని ప్రజలు కోరుతున్నారు.అధికారులు తక్షణమే క్షేత్రస్థాయిలో పరిశీలించి, మట్టి తరలింపునకు సంబంధించిన అనుమతులు, తవ్వకాల పరిమాణం, టిప్పర్ల రాకపోకలు, రోడ్లకు జరిగిన నష్టాన్ని పరిశీలించి ప్రజలకు వాస్తవాలను వెల్లడించాలని గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు.

# బొల్లం కృష్ణ మృతిపై ఆందోళన

**• జవహర్‌నగర్ డంపింగ్ యార్డు తొలగింపునకు పోరాటం**



**జవహర్‌నగర్, అక్టోబర్ 4 (పీసీడబ్ల్యూ న్యూస్):** జవహర్‌నగర్ జీహెచ్ఎంసీ పరిధిలోని డంపింగ్ యార్డు ప్రభావంతో ప్రజలు అనారోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారని పలు ప్రజా సంఘాల నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. సెప్టెంబర్ 24న అనారోగ్యంతో మృతి చెందిన బొల్లం కృష్ణకు ఆదివారం నివాళులర్పించారు.కీసర సర్కిల్ పరిధిలోని జవహర్‌నగర్, గబ్బిలాలపేట, వైఎస్సార్ నగర్ ప్రాంతంలో నిర్వహించిన కార్యక్రమంలో సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్, చైతన్య మహిళా సంఘం, పీఓడబ్ల్యూ (విముక్తి), జవహర్‌నగర్ డంపింగ్ యార్డు ఎత్తివేత జేఏసీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ డంపింగ్ యార్డు నుంచి వెలువడుతున్న దుర్వాసన, విషవాయువులు, కాలుష్యం కారణంగా పరిసర ప్రాంతాల ప్రజలు అనారోగ్య సమస్యలను ఎదుర్కొంటున్నారని తెలిపారు. డంపింగ్ ప్రభావిత ప్రాంతాల్లో అనారోగ్యాలు, మరణాలపై ప్రభుత్వం సమగ్ర అధ్యయనం చేపట్టాలని డిమాండ్ చేశారు.డంపింగ్ యార్డు నుంచి వెలువడుతున్న కాలుష్యాన్ని తక్షణమే నియంత్రించాలని, యార్డును శాశ్వతంగా తొలగించేందుకు స్పష్టమైన కార్యాచరణ రూపొందించాలని కోరారు. ప్రభావిత ప్రాంతాల్లో ఉచిత వైద్య సేవలు, వైద్య పరీక్షలు, స్వచ్ఛమైన తాగునీటి సౌకర్యం కల్పించాలని విజ్ఞప్తి చేశారు.బొల్లం కృష్ణ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవడంతో పాటు తగిన పరిహారం అందించాలని నాయకులు డిమాండ్ చేశారు. డంపింగ్ యార్డు సమస్య ఒక్క ప్రాంతానికే పరిమితం కాదని, ప్రజల ఆరోగ్యం, పరిశుభ్రమైన వాతావరణం కోసం సమిష్టిగా ఉద్యమాన్ని విస్తృతం చేస్తామని జేఏసీ నాయకులు తెలిపారు.కార్యక్రమంలో జేఏసీ చైర్మన్ షేక్ షావలి, కో-కన్వీనర్లు గద్దం సదానందం, గడిపే సునీత, జర్నలిస్ట్ కొన్నె వేణు, శారద, చైతన్య మహిళా సంఘం రాష్ట్ర కన్వీనర్ జ్యోతి, శ్రీదేవి, వసంత, అల్లూరి సావిత్రి తదితరులు పాల్గొన్నారు.

# ములుగు జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షుడిగా కుమార్ గౌడ్



**మేడారం, అక్టోబర్ 4 (పీసీడబ్ల్యూ న్యూస్):** ములుగు జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షుడిగా ముసినేపల్లి కుమార్ గౌడ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మేడారంలో జరిగిన సర్పంచుల చైతన్య సదస్సులో తెలంగాణ పంచాయతీరాజ్ ఛాంబర్ ఆధ్వర్యంలో నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో ఆయనను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా మల్లంపల్లి సర్పంచుల ఫోరం అధ్యక్షుడు ల్యాద శ్యామ్ రావు ఆధ్వర్యంలో సర్పంచులు కుమార్ గౌడ్‌ను శాలువాతో ఘనంగా సత్కరించారు.కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు రమణారెడ్డి, శ్రీనగర్ సర్పంచ్ ఆకుల మల్లేష్, మహమ్మద్ గౌస్‌పల్లి సర్పంచ్ కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.నూతనంగా ఎన్నికైన జిల్లా అధ్యక్షుడికి పలువురు సర్పంచులు అభినందనలు తెలిపారు.

# బిక్షపతి మృతదేహానికి బడే నాగజ్యోతి నివాళి



**తాడ్వాయి, అక్టోబర్ 4 (పిసిడబ్ల్యూ న్యూస్ ):** తాడ్వాయి మండలం కల్వపల్లి గ్రామానికి చెందిన సిద్ధబోయిన బిక్షపతి మృతి చెందగా, ఆయన పార్థివదేహానికి ములుగు నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జి, మాజీ జెడ్పీ చైర్‌పర్సన్ బడే నాగజ్యోతి-జగదీష్ పూలమాల వేసి నివాళులర్పించారు. బిక్షపతి మృతి విషయం తెలుసుకున్న ఆమె ఆదివారం ఆయన స్వగృహానికి వెళ్లి పార్థివదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు.అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ విషాద సమయంలో కుటుంబానికి బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో ఊరట్టం సర్పంచ్ కొమరం శైలజ, మాజీ సర్పంచులు సిద్ధబోయిన శివరాజ్, గొంది శ్రీధర్, బీఆర్ఎస్ నాయకులు పీర్ల నరేష్, చాలమయ్య, ఎం.డి. రఫీక్, బడే యాదగిరి, యాదవెల్లి మధు, కోట సురేష్, కొమరం సిద్దు తదితరులు పాల్గొన్నారు.

# అనాథ బాలుడికి అండగా బాడిశ నాగ రమేష్



**మంగపేట, అక్టోబర్ 4 (పిసిడబ్ల్యూ న్యూస్):** తల్లిదండ్రులను కోల్పోయి అనాథగా మిగిలిన బాలుడికి శ్రీ రామకృష్ణ సేవా ట్రస్ట్ చైర్మన్, బీఆర్ఎస్ పార్టీ ములుగు జిల్లా నాయకులు బాడిశ నాగ రమేష్ అండగా నిలిచారు. మంగపేట మండలం కొత్తమల్లూరు గ్రామానికి చెందిన బట్ట సతీష్, ఆయన భార్య బట్ట నిర్మల ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో వారి కుమారుడు రిషి అనాథగా మిగిలాడు. విషయం తెలుసుకున్న బాడిశ నాగ రమేష్ రిషి ఇంటికి వెళ్లి పరామర్శించారు. బాలుడికి ధైర్యం చెప్పి, భవిష్యత్తులో ఏ అవసరం వచ్చినా తనను సంప్రదించాలని, అన్ని వేళలా అండగా ఉంటానని భరోసా ఇచ్చారు.ఈ సందర్భంగా తన వంతు సహాయంగా రూ.5 వేల నగదు, 25 కిలోల బియ్యం అందించారు. కార్యక్రమంలో కొత్తమల్లూరు గ్రామ అధ్యక్షులు మునిగల సాంబుల్, మల్లూరు గ్రామ అధ్యక్షులు సోయం ఈశ్వర్, నిమ్మగూడెం గ్రామ అధ్యక్షులు కొమరం పుల్లారావు, అక్కినేపల్లి మల్లారం గ్రామ అధ్యక్షులు రూపభద్రయ్య, మండల నాయకులు కుదురుపాక చిట్టిబాబు, మండల సంతోష్, ఇందార రమేష్, బట్ట యుగేందర్, నరసింహులు, మహిళా కార్యకర్తలు సరిత, శివలక్ష్మి, ఈశ్వరమ్మ, సోషల్ మీడియా వారియర్ మునిగేలా నరేష్ తదితరులు పాల్గొన్నారు.

PCW తెలుగు దినపత్రిక


# అంబేద్కర్ సంఘం ఎన్నిక రద్దు

● జిల్లా అధ్యక్షుడు క్యాదాసి ప్రభాకర్


జైభీం !! జైతెలంగాణ !! జైభారత్ !!
తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం
రి.నెం. 1546/2022
కరీంనగర్ జిల్లా
క్యాదాసి ప్రభాకర్
అధ్యక్షులు, కరీంనగర్ జిల్లా
సెల్: 95500 92216
తేది: 04/10/2026
ప్రెస్ నోట్
తేది 27/09/2026 రోజున తెలంగాణ అంబేడ్కర్ యువజన సంఘం కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 2వ డివిజన్ నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది ఈ కమిటీ నిన్న స్థానిక నాయకులను కలిసిన తర్వాత సోషల్ మీడియాలో B.J.P. మరియు B.R.S ప్యానల్ ... జరిగిన ఎన్నికల్లో B.R.S ప్యానల్ B.J.P. ప్యానల్ పైన విజయం సాధించి... అని పోస్ట్ చేయడంతో రాష్ట్ర నాయకత్వం మరియు జిల్లా నాయకత్వం వివరణ కోరగా ఎలాంటి సమాధానం ఇవ్వకపోగా నిర్లక్ష్యంగా సమాధానం చెప్పడంతో రాష్ట్ర నాయకత్వం జిల్లా కమిటీకి 2వ డివిజన్ కమిటీని రద్దు చేయాలని ఆదేశాలు జారీచేయడం జరిగింది. అంబేడ్కర్ గారి ఆశయాలను మరియు సిద్ధాంతాలను అమలుపర్చే ... రాజకీయ పార్టీల ప్యానల్ పోస్టులు పోస్ట్ చేయడం సంఘ నియమాలకు విరుద్ధం ... అంబేడ్కర్ గారి గౌరవానికి భంగం కలుగకుండా భవిష్యత్ ఈ మేరకు కమిటీ రద్దు చేయడమైనది త్వరలో నూతన కమిటీ ఏర్పాటు చేయడం జరుగుతుంది ప్రకటిస్తాం,
క్యాదాసి ప్రభాకర్
TAYS అధ్యక్షులు
కరీంనగర్ జిల్లా
షటర్ నెం. 9, 2వ అంతస్తు శ్రీక్ ప్లాజా, తెలంగాణ చౌక్, కరీంనగర్-505 001. తెలంగాణ రాష్ట్రం

**కరీంనగర్, అక్టోబర్04(పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ కార్పొరేషన్ రెండో డివిజన్ తీగలగుట్టపల్లిలోని తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం నూతన కమిటీని రద్దు చేస్తున్నట్లు తెలంగాణ అంబేద్కర్ సంఘం జిల్లా అధ్యక్షుడు క్యాదాసి ప్రభాకర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికైన నూతన కమిటీ బీ ఆర్ఎస్ ప్యానెల్ గా చెప్పుకుంటూ స్థానిక పార్టీ ముఖ్య నాయకులను కలిసి, సన్మానం అందుకున్నట్లు సోషల్ మీడియాలో పలు చోట్ల పోస్ట్ చేయడం జరిగింది. కుల సంఘం ఎన్నికలకి రాజకీయ పార్టీలను జోక్యం చేయడమనేది సంఘం ఎన్నికల నిబంధనలకు విరుద్ధం. అసలు ఈ ఎన్నిక ప్రక్రియలో ఏ ప్యానెల్ లేకున్నా.. బీజేపీ ప్యానెల్ పై బీ ఆర్ఎస్ ప్యానెల్ గెలిచిందని చెప్పడం సరైన పద్ధతి కాదు. ఈ విషయంపై జిల్లా కమిటీ రాష్ట్ర కమిటీ వెంటనే విచారణ జరిపించింది. తెలంగాణ అంబేద్కర్ కుల సంఘం ఎన్నికలకి రాజకీయ పార్టీలకు ఎలాంటి సంబంధం లేదు. ఇలా సంఘం ప్రతిష్ట కు భంగం కలిగించిన నూతన కమిటీపై క్రమశిక్షణ చర్యల్ని తీసుకోవాలని రాష్ట్ర కమిటీ నిర్ణయించింది. ఈ మేరకు నూతన కమిటీ సకాలంలో వివరణ ఇవ్వకుండా జాప్యం చేయడమే కాకుండ నిర్లక్ష్యంగా సమాధానం ఇచ్చినందుకు చర్యగా... ఎన్నికైన కమిటీని పూర్తిగా రద్దు చేయడం జరిగిందని జిల్లాధ్యక్షుడు ప్రభాకర్ పేర్కొన్నారు.

# గిరిజన సంక్షేమం, పార్టీ బలోపేతానికి కృషి చేస్తా: గుగులోతు తిరుపతి నాయక్





**కరీంనగర్,అక్టోబర్04(పిసిడబ్ల్యూ న్యూస్):** బీజేపీ రాష్ట్ర గిరిజన మోర్చా అధికార ప్రతినిధిగా నియమితులైన ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు చెందిన గుగులోతు తిరుపతి నాయక్ పార్టీ అధిష్టానానికి కృతజ్ఞతలు తెలిపారు.తన నియామకానికి సహకరించి, ప్రోత్సహించిన కరీంనగర్ ఎంపీ, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అలాగే రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు సూచనల మేరకు తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర గిరిజన మోర్చా అధ్యక్షుడు నేనావత్ రవి నాయక్కు కృతజ్ఞతలు తెలిపారు.గిరిజనుల సంక్షేమమే లక్ష్యంగా తండాలు, గూడేలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని తిరుపతి నాయక్ తెలిపారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం గిరిజనుల అభ్యున్నతికి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్తానన్నారు. తెలంగాణలో బీజేపీని మరింత బలోపేతం చేసేందుకు అహర్నిశలు శ్రమిస్తూ, పార్టీ అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తానని ఆయన స్పష్టం చేశారు.

# మనసున్న మహారాజు ఎన్ఆర్ఐ తోట సత్యం....

- నిరుపేద కుటుంబాలకు ఆర్థిక సహాయం....



**రామడుగు,అక్టోబర్04(పిసిడబ్ల్యూ న్యూస్):** రామడుగు మండల కేంద్రంలో ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతున్న 13 నిరుపేద కుటుంబాలకు ఎన్నారై తోట సత్యం సహకారంతో స్వర్గీయ తోట బుచ్చమ్మ వెంకయ్య జ్ఞాపకార్థంతో ప్రతినెల కిరాణా సామాగ్రిని అందజేస్తూ అండగానిలుస్తున్నారు. అదనంగా నేనున్నానంటూ కుటుంబాలకు మరింత భరోసా కల్పించేందుకు ఒక్కొక్కరికి దసరా కానుకగా రే,000 చొప్పున ఆర్థిక సహాయం అందించారు. ఈ ఆర్థిక సహాయాన్ని నాగి శేఖర్, సముద్రాల శ్రీనివాస్ ద్వారా అందజేశారు. ఆర్థిక సహాయం అందుకుంటున్న వారు బసర వేణి రజిత జిట్టవేణి మమతజిట్టవేణి భాగ్య జిట్టవేణి భారతిగంట రేవతిగంటె భారతమ్మబొజ్జే గంగమ్మ నూనె రజిత. మామిడి అంజయ్యగంటే హరిత రాముడుగు అశోక్ ఎండి జుల్లు బత్తిని మల్లేశం ఆపదలో ఉన్నవారికి అండగా నిలుస్తూ, నిరుపేద కుటుంబాలకు చేయూతనందిస్తున్న ఎన్నారై తోటసత్యంకి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

# కరీంనగర్ వన్ డిపో అధ్యక్షులుగా వైద్యుల అంజన్ కుమార్

- టు డిపో అధ్యక్షులుగా రాచకొండ చక్రధర్ రావు ఏకగ్రీవ నియామకం





**కరీంనగర్, అక్టోబర్ 04(పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ వన్ డిపో అధ్యక్షులుగా వైద్యుల అంజన్ కుమార్, టు డిపో అధ్యక్షులుగా రాచకొండ చక్రధర్ రావు లను కాంగ్రెస్ అనుబంధ సంస్థలైన ఐ. ఎన్. టి యు సి, ఎస్.డబ్ల్యూ.యు, టి.డబ్ల్యూ.యు, ఎస్.డబ్ల్యూ. ఎఫ్, యూనియన్ నాయకులు అందరూ కలిసి ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.ఈ సందర్భంగా అంజన్ కుమార్, రాచకొండ చక్రధర్ రావు మాట్లాడుతూ.. అక్టోబర్ 9న జరిగే ఆర్టీసీ గుర్తింపు ఎన్నికల్లో కాంగ్రెస్ అనుబంద సంస్థ నుండి పోటీ చేసే అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించి రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కి బహుమతిగా ఇవ్వాలని అన్నారు. కార్మికులకు ఎలాంటి సమస్యలు వచ్చిన తమ దృష్టికి తీసుకువస్తే మంత్రితో మాట్లాడి సమస్యలు పరిష్కరిస్తామని అన్నారు.ఈ సమావేశంలో నాయకులు టి. ఆర్.రెడ్డి, రాజు, ఐ. ఎన్.టి యు.సి, ఎస్.డబ్ల్యూ.యు, టి. డబ్ల్యూ.యు, ఎస్.డబ్ల్యూ.ఎఫ్, కి చెందిన నాయకులు మరియు వన్, టూ, డిపోలకు చెందిన నాయకులు పాల్గొన్నారు.

# శ్రీనగర్‌లో ఘనంగా బొడ్డెమ్మ వేడుకలు

● తెలంగాణ సంస్కృతి,సంప్రదాయాలను ప్రతిబింబించేలా మహిళల సందడి

● శ్రీనగర్ గ్రామంలో పండుగ వాతావరణం




**జేడీ మల్లంపల్లి అక్టోబర్ 4(పిసిడబ్ల్యూ న్యూస్):** శ్రీనగర్ గ్రామంలో బొడ్డెమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. నాలుగో రోజు బొడ్డెమ్మ వేడుకల్లో భాగంగా మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని సంప్రదాయబద్ధంగా పూజలు నిర్వహించారు.మహిళలు సంప్రదాయ వస్త్రధారణతో అలంకరించుకుని బొడ్డెమ్మను అందంగా తీర్చిదిద్దారు.తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బొడ్డెమ్మ వేడుకలను మహిళలు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. బొడ్డెమ్మ చుట్టూ చేరి సంప్రదాయ పాటలు పాడుతూ, కోలాటాలు ఆడుతూ ఉత్సాహంగా గడిపారు. చిన్నారులు, మహిళలు కలిసి వేడుకల్లో పాల్గొనడంతో శ్రీనగర్ గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది.ఈ సందర్భంగా మహిళలు తెలంగాణ పల్లె సంస్కృతిని ప్రతిబింబించే పాటలు ఆలపిస్తూ,కోలాటాలతో సందడి చేశారు. సంప్రదాయాలను భావితరాలకు అందించాలనే ఉద్దేశంతో ప్రతి ఏటా బొడ్డెమ్మ వేడుకలను నిర్వహిస్తున్నామని మహిళలు తెలిపారు.బొడ్డెమ్మ వేడుకలతో కాలనీలో ఆధ్యాత్మికతతో పాటు ఆనందోత్సాహాలు వెల్లివిరిశాయి.

# ఎన్ఆర్ఐ పెరెంట్స్ అసోసియేషన్ జిల్లా నూతన కమిటీ ఎన్నిక

- జిల్లా అధ్యక్షప్రధాన కార్యదర్శులుగా హిమబిందు, హనుమంతురావు



**ఖమ్మం ప్రతినిధి, అక్టోబర్ 4 (పిసిడబ్ల్యూ న్యూస్) :** ఎన్ఆర్ఐ పెరెంట్స్ అసోసియేషన్ జిల్లా కమిటీ సమావేశం ఆదివారం ఖమ్మం నగరంలోని మంచికంటి భవన్ లో ఘనంగా జరిగింది. ఈ సమావేశానికి జిల్లా, రాష్ట్ర ఎన్ఆర్ఐ పెరెంట్స్ అసోసియేషన్ బాధ్యులు, సభ్యులు, తల్లిదండ్రులు హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షురాలుగా హిమబిందు, ప్రధానకార్యదర్శిగా హనుమంతురావు, జిల్లా కార్యవర్గ సభ్యులుగా శ్రీరామనేని రామారావు లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన హిమబిందు, హనుమంతరావు, రామనేని రామారావు లు మాట్లాడుతూ.. తమపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అసోసియేషన్ కోసం కృషి చేస్తామని హామి ఇచ్చారు.

# ఉపాధ్యాయుల సంక్షేమమే ధ్యేయంగా పిఆర్టియు నూతన కమిటీ

- సంఘ బలోపేతం.. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందడుగు
- కట్టా శేఖర్‌రావుకు అధ్యక్ష బాధ్యతలు.. ఆర్. రంగారావుకు ప్రధాన కార్యదర్శి పగ్గాలు





**ఖమ్మం ప్రతినిధి, అక్టోబర్ 4 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఉపాధ్యాయుల హక్కులు, సంక్షేమం, గౌరవప్రదమైన సేవా పరిస్థితుల కోసం నిరంతరం పోరాడుతూ.. విద్యార్థుల భవిష్యత్తుకు బలమైన బాటలు వేస్తున్న పిఆర్టియు ఖమ్మం జిల్లా నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నికైంది. రాబోయే రెండేళ్ల కాలానికి జిల్లా అధ్యక్షుడిగా కట్టా శేఖర్‌రావు, ప్రధాన కార్యదర్శిగా ఆర్. రంగారావు లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఖమ్మంలోని పిఆర్టియు సంఘ కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన జిల్లా కౌన్సిల్ సమావేశంలో నూతన కార్యవర్గ ఎన్నికలు జరిగాయి. సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు టి. జితేందర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి టి. నరేష్ ఎన్నికల అధికారులుగా వ్యవహరించారు.ఉపాధ్యాయుల సమస్యలను తమ సమస్యలుగా భావించి.. ప్రతి ఉపాధ్యాయుడి గొంతుకగా నిలవడం, వారి హక్కుల సాధనకు ఐక్యంగా పోరాడటం, విద్యారంగ అభివృద్ధికి మరింత అంకితభావంతో పనిచేయడం నూతన కార్యవర్గం ముందున్న ప్రధాన బాధ్యతగా సమావేశంలో ప్రతినిధులు పేర్కొన్నారు. ఉపాధ్యాయుడి సంక్షేమం బలపడితేనే విద్యార్థి భవిష్యత్తు బంగారు బాట పడుతుందనే భావనతో సంఘాన్ని మరింత ప్రజా, ఉపాధ్యాయ అనుకూలంగా తీర్చిదిద్దాలని ఆకాంక్షించారు. నూతన కార్యవర్గంలో అసోసియేట్ అధ్యక్షులుగా జి. విజయ్, అమృత్‌కుమార్, ఆర్. బ్రహ్మారెడ్డి, మహిళా అసోసియేట్ అధ్యక్షురాలిగా జి. సుజాత ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా టి. రత్నకుమార్, ఏ. సోమ్లా, బోబోలు శ్రీనివాసరావు, కొమ్ము శ్రీనివాసరావు, డి. రవికుమార్ ఎన్నికయ్యారు.కార్యదర్శులుగా బి. కమలాకర్‌రెడ్డి, తాల్లూరి చంద్రశేఖర్, బి. రాములు, కె. దయాకర్ ఎన్నికయ్యారు. నూతన కమిటీ ఎన్నికతో జిల్లాలో పిఆర్టియు కార్యకలాపాలకు మరింత ఊపు రానుందని, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి సంఘం ఐక్యంగా ముందుకు సాగుతుందని నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో అన్ని మండలాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులతో పాటు రాష్ట్ర, జిల్లా, మండల కార్యవర్గ సభ్యులు, పిఆర్టియు నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. నూతన కార్యవర్గానికి పలువురు అభినందనలు తెలిపారు.

# చిన్ననాటి మిత్రులతో మంత్రి పొంగులేటి ఆత్మీయ సమావేశం






**కల్లూరు, అక్టోబర్ 4 (పిసిడబ్ల్యూ న్యూస్) :** చిన్ననాటి మిత్రులతో రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి శనివారం ఖమ్మంలోని తన కార్యాలయంలో ఆత్మీయంగా సమావేశమయ్యారు. కల్లూరులో మిత్రులతో నిన్న సాయంత్రం జరిగిన భేటీలో ఇచ్చిన మాట మేరకు శనివారం ఉదయం ప్రత్యేక సమావేశ మందిరంలో మిత్రులతో కొద్దిసేపు సరదాగా గడిపారు.ఈ సందర్భంగా సమావేశ మందిరంలో ఉన్న ఎస్పీ, ఎమ్మెల్యే, పోలీస్ కమిషనర్ తదితరులకు తన వెంట ఉన్న వారిని పరిచయం చేస్తూ.. వీరంతా తన చిన్ననాటి క్లాస్‌మేట్స్ అని మంత్రి చెప్పడం మిత్రుల్లో ఆనందం నింపింది. సుమారు 15 నిమిషాల పాటు ఆహ్లాదకర వాతావరణంలో మిత్రులతో మంత్రి ముచ్చటించారు.అనంతరం మిత్రుల గెట్ టు గెదర్ కార్యక్రమం గురించి మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డితో చర్చించారు. అక్టోబర్ 25 లేదా నవంబర్ 1న కార్యక్రమం నిర్వహించాలని భావిస్తున్నామని మిత్రులు తెలిపారు. దీనికి స్పందించిన మంత్రి.. తనకు అనుకూలమైన తేదీని రెండు, మూడు రోజుల్లో ఫోన్ చేసి తెలియజేస్తానని చెప్పారు. దీంతో త్వరలోనే గెట్ టు గెదర్ కార్యక్రమం తేదీ ఖరారు కానుంది.

# వర్రె యాకయ్యకు సీఎం సహాయనిధి ఆర్థిక సాయం

- చెక్కును అందజేసిన చిలుకోయలపాడు గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బాలిన రవికుమార్



**(సీరోల్, అక్టోబర్ 4, పీసీడబ్ల్యూ న్యూస్):** ఆపదలో ఉన్న పేద, మధ్యతరగతి కుటుంబాలకు ప్రభుత్వం అందిస్తున్న ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) అండగా నిలుస్తోంది. ఈ క్రమంలో చిలుకోయలపాడు గ్రామానికి చెందిన వర్రె యాకయ్యకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన ఆర్థిక సహాయాన్ని గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బాలిన రవికుమార్ అందజేశారు.ఈ సందర్భంగా బాలిన రవికుమార్ మాట్లాడుతూ.. అనారోగ్యం, ఇతర అత్యవసర పరిస్థితుల్లో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాలకు సీఎం సహాయనిధి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా ప్రయోజనం చేకూరేలా కృషి చేస్తామని పేర్కొన్నారు.గ్రామస్థులకు అవసరమైన సమయంలో అండగా నిలుస్తూ, ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరువ చేయడంలో కాంగ్రెస్ నాయకులు కృషి చేస్తున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో సీరోల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బుడిగం లక్ష్మీనారాయణ, చిలుకోయలపాడు గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పారేపల్లి పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# గోపయ్య జీవితం.. ఓ పరిపూర్ణ ప్రస్థానం

**- వేలాది విద్యార్థుల జీవితాలకు వెలుగులు పంచిన ఉపాధ్యాయుడు..**

**- నేటి యువతకు విలువల బాట చూపిన మహనీయుడు**

**- వృద్ధాప్యాన్ని గౌరవంగా చూసుకోవడమే నిజమైన నివాళి**





**ఖమ్మం ప్రతినిధి, అక్టోబర్ 4 (పిసిడబ్ల్యూ న్యూస్)** :ఓ ఉపాధ్యాయుడిగా వేలాది మంది విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పి.. వారి జీవితాల్లో వెలుగులు నింపి.. 95 ఏళ్ల సుదీర్ఘ జీవితాన్ని విలువలు, మానవీయతతో సాగించిన రిటైర్డ్ ప్రధానోపాధ్యాయుడు గోపయ్య జీవితం నేటి యువతకు ఆదర్శప్రాయమని రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎం. సుబ్బయ్య, తాళ్లూరి వేణు అన్నారు. ఖమ్మం గాంధీచౌక్‌లోని ఫంక్షన్‌హాల్‌లో శ్రీనివాస్ అధ్యక్షతన రిటైర్డ్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ఆదివారం రిటైర్డ్ ప్రధానోపాధ్యాయుడు గోపయ్య సంస్మరణ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎం. సుబ్బయ్య, తాళ్లూరి వేణు, గెజిటెడ్ ఉద్యోగుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మోదుగు వేలాద్రి లు మాట్లాడుతూ.. గోపయ్య కేవలం ఉపాధ్యాయుడిగానే కాకుండా, విలువలకు నిలువెత్తు నిదర్శనంగా జీవించారని కొనియాడారు. వేలాది మంది విద్యార్థులను తీర్చిదిద్ది సమాజానికి అందించడం ఆయన జీవితానికి దక్కిన గొప్ప గౌరవమని పేర్కొన్నారు. 95 ఏళ్ల జీవితాన్ని సంతృప్తిగా, ఆదర్శప్రాయంగా గడిపిన గోపయ్య సేవలు ఎప్పటికీ స్ఫూర్తిగా నిలుస్తాయని అన్నారు. ఆయన చూపిన విలువల బాటలో నడవడమే ఆయనకు అందించే అసలైన నివాళి అని తెలిపారు. వృద్ధాప్యం జీవితానికి చివరి దశ కాదని.. అనుభవాల సంపదను పంచే విలువైన దశ అని అన్నారు. తల్లిదండ్రులు, వృద్ధులను కుటుంబ సభ్యులు ఆప్యాయతతో, గౌరవంతో చూసుకోవాలని సూచించారు. వృద్ధుల కళ్లలో కనిపించే సంతృప్తి.. కుటుంబానికి లభించే అతిపెద్ద ఆశీర్వాదమని పేర్కొన్నారు. గోపయ్య వృద్ధాప్యంలో ఆయన కుటుంబ సభ్యులు చూపిన శ్రద్ధ, గౌరవం అభినందనీయమని అన్నారు. గోపయ్య భౌతికంగా దూరమైనా.. ఆయన బోధించిన విలువలు, తీర్చిదిద్దిన విద్యార్థుల జ్ఞాపకాలు, సమాజానికి అందించిన సేవల రూపంలో చిరస్థాయిగా నిలిచిపోతారని వక్తలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు యలమద్ది వెంకటేశ్వర్లు, నగరశాఖ అధ్యక్షులు ఆదినారాయణ, రమణ యాదవ్, ఆంజనేయులు, రాధాకృష్ణ తదితరులు పాల్గొని గోపయ్యకు ఘన నివాళులు అర్పించారు.

# వెయ్యికి పైగా వాహనాలతో శంషాబాద్‌కు శంకర్ భారీ ర్యాలీ

- శంకర్ ఆధ్వర్యంలో కదిలిన కాంగ్రెస్ దండు.. షాద్‌నగర్ దద్దరిల్లే
- ఓబీసీ సభకు షాద్‌నగర్ నుంచి భారీగా తరలిన కాంగ్రెస్ శ్రేణులు





**షాద్ నగర్,అక్టోబర్ 4 (పిసిడబ్ల్యూ న్యూస్) :** షాద్‌నగర్ నుంచి శంషాబాద్‌లో నిర్వహించిన ఓబీసీ మహా బహిరంగ సభకు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణులు భారీగా తరలివెళ్లాయి. వెయ్యికి పైగా వాహనాలతో భారీ ర్యాలీగా బయలుదేరిన కార్యకర్తలు కాంగ్రెస్ నినాదాలతో పట్టణాన్ని హోరెత్తించారు. ముందుగా చౌడమ్మగుట్టలో ఆంజనేయస్వామిని ఎమ్మెల్యే దర్శించుకున్నారు. అనంతరం పట్టణ కూడలికి చేరుకున్న ఎమ్మెల్యేకు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికి గజమాలతో సత్కరించారు. బాణసంచా కాల్చి సంబరాలు నిర్వహించారు. ఎమ్మెల్యే డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించి ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్యకర్తలు ఉత్సాహంగా నృత్యాలు చేస్తూ నినాదాలు చేశారు. ఓబీసీల హక్కుల సాధనే లక్ష్యంగా ముందుకు సాగుతామని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. సామాజిక, రాజకీయ అభివృద్ధికి కులగణన ఎంతో కీలకమన్నారు. బీసీ కులగణన చేపట్టే వరకు కేంద్ర ప్రభుత్వంపై పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. సభకు భారీగా తరలివచ్చిన ఓబీసీలు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్, అగ్గనూర్ బసవేశ్వర్, అందే మోహన్, కేకే కృష్ణ, జాంగారి రవి తదితరులు పాల్గొన్నారు.

# సిద్దాపూర్ డంపింగ్ యార్డు జీవో 641 రద్దు చేయాలి

**- నిరవధిక నిరాహార దీక్షలకు మద్దతు తెలిపిన మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్**




**షాద్ నగర్,అక్టోబర్ 4 (పిసిడబ్ల్యూ న్యూస్) :** సిద్దాపూర్ గ్రామంలో ఎకో టౌన్ పేరుతో ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో 641ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సిద్దాపూర్ డంపింగ్ యార్డు వ్యతిరేక పోరాట జేఏసీ ఆధ్వర్యంలో చేపట్టిన నిరవధిక నిరాహార దీక్షలకు మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ మద్దతు తెలిపారు. దీక్షా శిబిరాన్ని సందర్శించి ఉద్యమకారులకు సంఘీభావం ప్రకటించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రొఫెసర్ హరగోపాల్, ప్రొఫెసర్ విజయ్ హాజరుకాగా, మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ మాట్లాడుతూ... డంపింగ్ యార్డు ఏర్పాటుతో ప్రజల ఆరోగ్యం, పర్యావరణం, భూగర్భ జలాలకు తీవ్ర ముప్పు వాటిల్లుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికే పరిసర ప్రాంతాల్లో భూగర్భ జలాల కాలుష్య సమస్యలు ఉన్నాయని, ప్రజలకు నష్టం కలిగించే డంపింగ్ యార్డు ఏర్పాటును ప్రభుత్వం వెంటనే విరమించుకోవాలని డిమాండ్ చేశారు. ప్రజల అభిప్రాయాలకు గౌరవం ఇచ్చి జీవో 641ను రద్దు చేయాలని, ప్రజల న్యాయమైన పోరాటానికి తన సంపూర్ణ మద్దతు ఉంటుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జేఏసీ చైర్మన్ రాంబల్ నాయక్, కన్వీనర్ పినపాక ప్రభాకర్, సామాజికవేత్త వనమాల, జేఏసీ నాయకులు, వివిధ పార్టీల నాయకులు, యువత, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గడప గడపకు సంక్షేమ ఫలాలు

**- 216 మంది లబ్ధిదారులకు రూ. 1,02,51,000 విలువ గల సీఎంఆర్ఎఫ్, కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ చేసిన మంత్రి**





**ఖమ్మం ప్రతినిధి, అక్టోబర్ 4 (పిసిడబ్ల్యూ న్యూస్) :** గడప గడపకు ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి ఫలాలు అందించడమే ప్రజా ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఆదివారం స్థానిక శ్రీ శ్రీ సర్కిల్ వద్ద గల తన నివాసంలో ఖమ్మం రూరల్, ఎదులాపురం మునిసిపాలిటీ పరిధిలోని 216 మంది లబ్ధిదారులకు ఒక కోటి 2 లక్షల 51 వేల రూపాయల విలువగల చెక్కులను పంపిణీ చేశారు. ఇందులో ఖమ్మం రూరల్ మండలానికి చెందిన 51 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులు, ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని 70 మంది, ఖమ్మం రూరల్ మండలం పరిధిలోని 95 మంది లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను మంత్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... ఆపదలో ఉన్న ప్రతి నిరుపేద కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని, పేదల కన్నీళ్లు తుడవడమే తమ ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. నిరుపేదలకు వైద్య ఖర్చుల భారం కాకూడదనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి సహాయ నిధిని వేగంగా అందిస్తున్నామన్నారు. అలాగే ఆడబిడ్డల పెళ్లిళ్లకు కళ్యాణలక్ష్మి పథకం ఎంతో ఆసరాగా నిలుస్తోందని చెప్పారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు సకాలంలో అందేలా చర్యలు చేపట్టామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.

# కరెంటు కోతలు ఎత్తివేయాలి.. అర్హులందరికీ పెన్షన్లు ఇవ్వాలి




**- ప్రజల కష్టాలకు పరిష్కారం చూపాలంటూ సోమవారం కలెక్టరేట్ వద్ద మాస్ లైన్ ధర్నా**

**- విద్యుత్ కోసం రైతుల ఎదురుచూపులు.. పెన్షన్ కోసం వృద్ధుల నిరీక్షణకు ముగింపు పలకాలి**

**ఖమ్మం ప్రతినిధి, అక్టోబర్ 4 (పిసిడబ్ల్యూ న్యూస్) :** విద్యుత్ కోతలతో ప్రజలు, రైతులు పడుతున్న ఇబ్బందులను తొలగించాలని, అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ కొత్త పెన్షన్లు మంజూరు చేయాలని, ప్రజలపై భారంగా మారిన అధిక ధరలను నియంత్రించాలని డిమాండ్ చేస్తూ సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం ఖమ్మం జిల్లా కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించనున్నట్లు ఆ పార్టీ జిల్లా కార్యదర్శి సి.వై. పుల్లయ్య తెలిపారు. ఆదివారం జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. విద్యుత్ కోతలతో సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ముఖ్యంగా వ్యవసాయానికి అవసరమైన సమయంలో విద్యుత్ సరఫరా సక్రమంగా లేక రైతులు తీవ్రంగా నష్టపో తున్నారని అన్నారు. కరెంటు కోసం రైతులు గంటల తరబడి ఎదురుచూడాల్సిన పరిస్థితి ఏర్పడటం ఆందోళనకరమన్నారు. కౌలు రైతులు నీటి కొరతతో పంటలు దెబ్బతిని అప్పుల భారంతో సతమతమవు తున్నారని పేర్కొన్నారు. వృద్ధాప్యంలో ఆసరాగా నిలవా ల్సిన పెన్షన్ కోసం అర్హులైన పేదలు ఎదురు చూడాల్సిన పరిస్థితి రావడం బాధాకరమని పుల్లయ్య అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ కొత్త పెన్షన్లు మంజూరు చేయడంతో పాటు, ప్రజల జీవన వ్యయాన్ని దృష్టిలో ఉంచుకుని నిత్యావసర వస్తువులను అందుబా టులో ఉండే ధరలకు సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. అలాగే ప్రజలపై భారం మోపే విద్యుత్ మీటర్ల బిగింపు విధానాన్ని నిలిపివేయాలని కోరారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ప్రభుత్వం అమలు చేయకుండా మాటలకే పరిమితం అయిందని ఆయన విమర్శించారు. విద్యుత్ కోతలు లేకుండా నిరంతర విద్యుత్, అర్హులందరికీ పెన్షన్లు, సామాన్యులకు అందుబాటులో నిత్యావసర ధరలు వంటి సమస్యలకు ప్రభుత్వం తక్షణమే పరిష్కారం చూపాలని డిమాండ్ చేశారు. సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు నిర్వహిస్తున్న ఈ ధర్నాలో ప్రజలు, రైతులు, కౌలు రైతులు, పెన్షన్ కోసం ఎదురుచూస్తున్న అర్హులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని సి.వై. పుల్లయ్య పిలుపునిచ్చారు.

# సీతారామ ప్రాజెక్టుతో తాగు, సాగునీటి సమస్యకు పరిష్కారం

**- మహబూబాబాద్ ఎమ్మెల్యే డా. భూక్యా మురళీనాయక్**



**మహబూబాబాద్ అక్టోబర్ 4 (పిసిడబ్ల్యూ న్యూస్):** సీతారామ ప్రాజెక్టు నిర్మాణంతో నియోజకవర్గంలో తాగునీరు, సాగునీటి సమస్యలకు శాశ్వత పరిష్కారం లభించే అవకాశం ఉందని మహబూబాబాద్ ఎమ్మెల్యే డా. భూక్యా మురళీనాయక్ అన్నారు. ఆదివారం వైరా నియోజకవర్గం కారేపల్లి మండలం చీమలపాడు గ్రామంలో ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్యతో కలిసి సీతారామ ప్రాజెక్టును పరిశీలించారు. ప్రాజెక్టు కుడి కాలువ నిర్మాణం, నీటి ప్రవాహం, ఇల్లందు నుంచి మహబూబాబాద్ నియోజకవర్గానికి నీటిని తరలించే అవకాశాలను అధికారులతో కలిసి పరిశీలించారు. ప్రాజెక్టు నీటిని సమర్థవంతంగా వినియోగిస్తే రెండు నియోజకవర్గాల్లోని లక్షల ఎకరాలకు సాగునీరు అందించడంతో పాటు పట్టణ ప్రాంతాల్లో తాగునీటి సమస్యకు పరిష్కారం చూపవచ్చని ఎమ్మెల్యే తెలిపారు. రైతుల ప్రయోజనాలే లక్ష్యంగా అందుబాటులో ఉన్న నీటి వనరులను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గుగులోత్ జ్యోతి రమేష్‌నాయక్, మూల మధుకర్‌రెడ్డి, వేలపుల శ్రీనివాస్, నీటిపారుదల శాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# వేంపల్లెలో దసరా ఉత్సవాల ఆహ్వాన పత్రిక ఆవిష్కరణ



వేంపల్లె అక్టోబర్ 4 (పిసిడబ్ల్యూ న్యూస్) : స్థానిక సాయి నగర్లో వెలసిన శ్రీ దుర్గమ్మ దేవస్థానంలో ఈనెల 11వ తేదీ నుండి 20వ తేది వరకు దసరా ఉత్సవాలు ఘనంగా నిర్వహించనున్నట్లు ఆలయ వ్యవస్థాపకులు మాచిరెడ్డి రవికుమార్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆదివారం ఆలయంలో దసరా ఉత్సవాల ఆహ్వాన పత్రికలను ఆవిష్కరించారు. దుర్గమ్మ దగ్గర ఆలయ అర్చకులు శాకల్య విష్ణుశర్మ ఆహ్వాన పత్రికలను పూజించి అనంతరం ఆవిష్కరించారు. అనంతరం ఆలయ వ్యవస్థాపకులు మాచిరెడ్డి రవికుమార్ రెడ్డి మాట్లాడుతూ దసరా ఉత్సవాల్లో పది రోజులు శాస్త్రోక్తంగా విశేష పూజలు నిర్వహించనున్నారు. ఉత్సవాల్లో దుర్గమ్మ తల్లిని 10 రోజుల పాటు వివిధ అవతారాల్లో అమ్మవారిని అలంకరించి భక్తులకు దర్శనభాగ్యం కల్పించనున్నారు. అక్టోబర్ 20వ తేదీన శమీదర్శనం అనంతరం అంగరంగ వైభవంగా మంగళవాయిద్యాల నడుమ బాణసంచాలతో దుర్గమ్మ గ్రామోత్సవం నిర్వహించబడుతుందన్నారు.

# వైకాపా కార్యకర్తలు స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కండి

## - వైకాపా గ్రామ కమీటీల గుర్తింపు కార్డులు పంపిణీ



వేంపల్లె అక్టోబర్ 4 (పిసిడబ్ల్యూ న్యూస్) : వైకాపా పార్టీ కార్యకర్తలు అందరూ ఐక్యతతో పనిచేస్తూ.. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలని వేంపల్లె మండలం వైసిపి కన్వీనర్ కె.చంద్రఓబుల్ రెడ్డి, మాజీ జడ్పీటిసి ఎం.రవికుమార్ రెడ్డి లు కోరారు . ఆదివారం స్థానిక ఆ పార్టీ కార్యాలయంలో గ్రామ కమిటీల గుర్తింపు కార్డులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ స్థాయి నుండి క్యాడర్ ని మరింత బలోపేతం చేసేందుకు పార్టీ అధిష్టానం ప్రత్యేక గుర్తింపు కార్డులను పంపిణీ చేయడం జరిగిందన్నారు. గ్రామ, మండల స్థాయిల్లో నిబద్ధత కలిగిన కార్యకర్తలను గుర్తించి, వీరికి గుర్తింపు కార్డుతో పాటు రూ.5 లక్షల బీమా సదుపాయం కల్పించినట్లు వెల్లడించారు. రాబోయే స్థానిక సంస్థల్లో పార్టీ అభ్యర్థుల విజయానికి నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా కృషి చేయాలన్నారు. స్థానిక సంస్థల్లో పోటీ చేసేందుకు ఆసక్తి గల అభ్యర్థులు సంబంధిత అధికారులచే కుల ధృవీకరణ పత్రాలు, ఇంటిపన్ను, ప్రభుత్వ పరమైన ఇతరత్రా బకాయిలు లేకుండా నిరభ్యంతర పత్రాలు ముందుగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల ఉపాధ్యక్షులు మునీర్, రవిశంకర్ గౌడ్, ప్రచార కమిటీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి నిసార్ బాషా, జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి కటిక చంద్రశేఖర్, నాయకులు రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# జలజీవన్ మిషన్ సభ ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి సవిత



ప్రొద్దుటూరు అక్టోబర్ 4 (పిసిడబ్ల్యూ న్యూస్) :ప్రొద్దుటూరులో ఈ నెల 5న జరగనున్న జలజీవన్ మిషన్ ప్రారంభోత్సవ బహిరంగ సభ ఏర్పాట్లను రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి ఎస్. సవిత పరిశీలించారు. టీడీపీ జిల్లా అధ్యక్షుడు భూపేష్ రెడ్డి, బీజేపీ జిల్లా అధ్యక్షుడు సుబ్బారెడ్డి, జనసేన నాయకుడు రమణ తదితరులతో కలిసి సభా ప్రాంగణం, పార్కింగ్, రవాణా, ట్రాఫిక్, భోజనం, వైద్య, వసతి, మరుగుదొడ్ల ఏర్పాట్లను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో అభివృద్ధి పనులను వేగవంతం చేసిందన్నారు. ప్రొద్దుటూరు నియోజకవర్గ ప్రజలకు సాగు, తాగునీటిని సమృద్ధిగా అందించాలనే లక్ష్యంతో జలజీవన్ మిషన్ పనులను చేపడుతున్నట్లు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు రూ.30 వేల కోట్లతో జలజీవన్ మిషన్ పనులు జరుగుతున్నాయని వెల్లడించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్ తదితరులు కార్యక్రమానికి హాజరవుతున్నారని మంత్రి తెలిపారు. సభకు సుమారు లక్ష మంది వరకు ప్రజలు తరలివచ్చే అవకాశం ఉన్నందున వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని అధికారులను ఆదేశించారు. వైఎస్సార్ కడప జిల్లాలో విమానాశ్రయ టెర్మినల్ విస్తరణతో పాటు 'స్టార్టప్ కడప', 'ఇన్వెస్ట్ కడప', స్మార్ట్ కిచెన్స్, మున్సిపాలిటీల అభివృద్ధికి ప్రభుత్వం భారీగా నిధులు కేటాయించిందని మంత్రి వివరించారు. రాయలసీమను ఉద్యాన పంటల కేంద్రంగా అభివృద్ధి చేసి, పెద్దఎత్తున పెట్టుబడులను ఆకర్షించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. బీసీలకు న్యాయం జరిగేలా ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించిందని మంత్రి సవిత తెలిపారు. జలజీవన్ మిషన్ ద్వారా ప్రజలకు తాగునీరు, సాగునీటి సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపే దిశగా ప్రభుత్వం చర్యలు చేపడుతోందని పేర్కొన్నారు.

# సీఎం, డిప్యూటీ సీఎం పర్యటన నేపథ్యంలో భారీ భద్రత!

## ట్రాఫిక్ నియంత్రణకు ముందస్తు చర్యలు

## ప్రత్యామ్నాయ మార్గాలు ఎంచుకోవాలని పోలీసుల సూచన

ప్రొద్దుటూరు అక్టోబర్ 4 (పిసిడబ్ల్యూ న్యూస్) : రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి ప్రొద్దుటూరు పర్యటన నేపథ్యంలో పట్టణ పోలీసులు భారీ భద్రతా ఏర్పాట్లు చేపట్టారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సోమవారం ప్రొద్దుటూరులో జరిగే జల జీవన్ మిషన్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొననున్న నేపథ్యంలో పోలీసు యంత్రాంగం అప్రమత్తమైంది. ఈ పర్యటనకు ప్రజలు, కూటమి నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలివచ్చే అవకాశం ఉండటంతో పట్టణంలో ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టినట్లు ప్రొద్దుటూరు ఏఎస్పీ విభూ కృష్ణ తెలిపారు. ముఖ్యుల పర్యటన సందర్భంగా భద్రతతో పాటు వాహనాల రాకపోకలను క్రమబద్ధీకరించేందుకు ప్రత్యేక ట్రాఫిక్ ప్రణాళికను అమలు చేయనున్నట్లు



వెల్లడించారు. **జమ్మలమడుగుమైదుకూరు హైవేపై ఆంక్షలు** ప్రజలు, వాహనాల రద్దీని దృష్టిలో ఉంచుకుని జమ్మలమడుగుమైదుకూరు హైవేపై సోమవారం ఉదయం 7 గంటల నుంచి ట్రాఫిక్ ఆంక్షలు అమల్లోకి రానున్నాయి. ఈ సమయంలో సాధారణ వాహనాలను నిర్దేశించిన ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా మళ్లించను న్నారు. **వాహనాల మళ్లింపు** కడప, మైదుకూరు వైపు నుంచి ప్రొద్దుటూరు పట్టణంలోకి వచ్చే సాధారణ వాహనాల రాకపోకలను ముందుగా నిర్ణయించిన సర్కిళ్ల మీదుగా ప్రత్యామ్నాయ మార్గాలకు మళ్లించను న్నట్లు పోలీసులు తెలిపారు. పర్యటన పూర్తయ్యే వరకు వాహనదారులు పోలీసుల సూచనలను పాటిస్తూ ప్రత్యామ్నాయ మార్గాలను వినియోగించాలని కోరారు. సీఎం, డిప్యూటీ సీఎం పర్యటన సందర్భంగా ప్రజలు పోలీసులకు సహకరించాలని, అత్యవసర పరిస్థితులు మినహా ఆంక్షలు ఉన్న మార్గాల్లో ప్రయాణించకుండా ముందస్తుగా తమ ప్రయాణాలను ప్రణాళిక చేసుకోవా లని ఏఎస్పీ విభూ కృష్ణ సూచించారు. భద్రతా చర్యల్లో భాగంగా ముఖ్యమైన కూడళ్ల వద్ద అదనపు పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయడంతో పాటు, ట్రాఫిక్‌ను నిరంతరం పర్యవేక్షించేలా ప్రత్యేక బృందాలను రంగంలోకి దించుతున్నట్లు పోలీసు అధికారులు తెలిపారు.

# కోర్టు భవనాలు పగలగొట్టేంత అద్వాన్న స్థితిలో లేవు

## కోర్టు భవనాలను పరిశీలించిన కడప జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఆర్. రామ్ గోపాల్.

రాయచోటి అక్టోబర్ 4 (పిసిడబ్ల్యూ న్యూస్) : రాయచోటి పాత కోర్టు భవనాలను కూల్చివేసి అదే స్థానంలో నూతన భవనాలను నిర్మించాలని వచ్చిన ప్రతిపాదనను పరిశీలించడానికి కడప జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఆర్ రామ్ గోపాల్ ఆదివారం ఉదయం 11 గంటలకు రాయచోటి కోర్టు భవనాల వద్దకు వచ్చి పరిశీలించారు. కోర్టు భవనాలను పరిశీలించిన అనంతరం ఆయన ఒకింత ఆశ్చర్యాన్ని వ్యక్తం చేశారు. భవనాలు కూల్చే అంతగా అద్వాన్న స్థితిలో లేవని మైనర్ రిపేర్లు చేస్తే మరో 20 సంవత్సరాలు పాటు పాత బిల్డింగ్ లోనే రాయచోటి కి సంబంధించిన మూడు కోర్టులను జరపవచ్చని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. అప్పటికప్పుడు రోడ్లు భవనాల శాఖ డి. ఈ. ని పిలిపించి బిల్డింగ్ పనికిరాదని ఎవరు సర్టిఫై చేశారని ఆరా తీశారు. అవసరమైతే రోడ్లు భవనాల శాఖ ఉన్నతాధికారులతో మాట్లాడి ఒక ప్రత్యేక టీం ద్వారా మరింత లోతుగా బిల్డింగ్ పై అధ్యయనం చేయించి రిపేర్లు చేయించిన అనంతరం ఐదవ జిల్లా జడ్జి కోర్టు, సీనియర్ సివిల్ జడ్జి కోర్టు, జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఇక్కడే జరిగే విధంగా ఏర్పాట్లు చేసుకుందామని రాయచోటి న్యాయవాదులతో ఆయన అన్నారు. అవసరం అనుకుంటే ప్రస్తుతం





నూతన బిల్డింగ్ లో జరుగుతున్న అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు భవనంలో ఐదవ అదనపు జిల్లా జడ్జి కోర్టును జరుపుకుందామని న్యాయమూర్తి అన్నారు. పూర్తి సమాచారంతో న్యాయవాదులు ఒక రిప్రజెంటేషన్ ఇవ్వాలని ఆయన సూచించారు. **ఈ స్థలం కోర్టుకు పనికిరాదు** నూతన కోర్టు భవనాల నిర్మాణం కోసం గత ప్రభుత్వం కేటాయించామని చెబుతున్న వరిగ గుట్టల్లో రాయచోటికి 8 కిలోమీటర్ల దూరంలో ఉన్న గుట్టలను జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఆర్ రామ్ గోపాల్ పరిశీలించారు. భవనాల నిర్మాణం కంటే చదును చేయడానికి ఎక్కువ బడ్జెట్ అవసరం అవుతుందని రాయచోటికి దూరంగా ఉండే ఈ ప్రాంతం లో ఎలాంటి మౌలిక సదుపాయాలు లేవని ఇది కోర్టుకు అనుకూల మైన ప్రాంతం కాదని ఆయన అభిప్రాయ పడ్డారు. జిల్లా ప్రధాన న్యాయమూర్తి వెంట రాయచోటి ఐదవ అదనపు జిల్లా జడ్జ్ సుమలత, సీనియర్ సివిల్ జడ్జ్ ప్రసూన, జూనియర్ సివిల్ జడ్జ్ సుయోధన, లక్కిరెడ్డిపల్లి జూనియర్ సివిల్ జడ్జి భరత్ కమల్ రాయచోటి బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి రెడ్డి భాష, ఉపాధ్యక్షులు లక్ష్మీదేవి, సహాయ కార్యదర్శి సిద్దయ్య, ట్రెజరర్ ఖుష్మమా, స్పోర్ట్స్ సెక్రటరీ టీవీ రమణ, రాయచోటి బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు ఎన్ ప్రభాకర్ రెడ్డి, భారత న్యాయ వాదుల సంఘం కడప ఉమ్మడి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ టి.ఈశ్వర్, రాష్ట్ర కమిటీ సభ్యులు ఆర్.ఆనంద్ కుమా ర్, రాయచోటి ఐ ఏ ఎల్ అధ్యక్షులు యు. ధనుంజయ్ కుమార్, ప్రధాన కార్యదర్శి ఏం.ఖాదర్ బాషా న్యాయవాదులు సిబ్బంది పాల్గొన్నారు

# బీసీ రిజర్వేషన్లపై సుప్రీం తీర్పు రాగానే మున్సిపల్ ఎన్నికలు



## • ఎన్నికల ప్రక్రియను పూర్తి చేస్తాం: మంత్రి నారాయణ

నెల్లూరు, అక్టోబర్ 4 (పిసిడబ్ల్యూ న్యూస్) : రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ తెలిపారు. బీసీ రిజర్వేషన్లపై సుప్రీంకోర్టు తీర్పు వెలువడిన వెంటనే ఎన్నికల ప్రక్రియను ముందుకు తీసుకెళ్తామని చెప్పారు. నెల్లూరు పర్యటనలో మున్సిపల్ ఎన్నికలపై మీడియా అడిగిన ప్రశ్నలకు మంత్రి నారాయణ సమాధానమిచ్చారు. స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియను పూర్తి చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇప్పటికే ఆదేశించారని తెలిపారు. ప్రస్తుతం బీసీ రిజర్వేషన్ల అంశం సుప్రీంకోర్టు పరిధిలో ఉందని, తీర్పు వచ్చిన అనంతరం ఎన్నికల ప్రక్రియ వేగవంతమవుతుందని పేర్కొన్నారు. 16వ ఆర్థిక సంఘం కింద రాష్ట్రానికి సుమారు రూ. 12 వేల కోట్ల నిధులు మంజూరయ్యాయని మంత్రి తెలిపారు. స్థానిక సంస్థలకు ఎన్నికలు జరగని పక్షంలో ఆ నిధులు అందే పరిస్థితి ఉండదని అన్నారు. ఎన్నికల నిర్వహణకు వివిధ అంశాల్లో ఆటంకాలు ఎదురవుతున్నాయని, వాటిని అధిగమించి ఎన్నికల ప్రక్రియను పూర్తి చేస్తామని చెప్పారు. **23 మున్సిపాలిటీలకు నష్టం** గతంలో 23 మున్సిపాలిటీలకు ఎన్నికలు నిర్వహించకపోవడంతో ఆయా మున్సిపాలిటీలకు రావాల్సిన 15వ ఆర్థిక సంఘం నిధులు సక్రమంగా అందలేదని నారాయణ తెలిపారు. స్థానిక సంస్థలను బలోపేతం చేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. వార్డుల విభజన, రిజర్వేషన్లు ఈసీ పరిధిలో వార్డుల విభజన, రిజర్వేషన్ల ప్రక్రియ ఎన్నికల సంఘం పరిధిలో ఉంటుందని మంత్రి స్పష్టం చేశారు. బీసీ రిజర్వేషన్లపై సుప్రీంకోర్టు తీర్పు వెలువడిన అనంతరం ఎన్నికల ప్రక్రియ మరింత వేగం పుంజుకు ంటుందని తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికలను కూడా విజయవంతంగా పూర్తి చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని మంత్రి నారాయణ పేర్కొన్నారు.

# కష్టాల్లో ఉన్న భారత్‌ను సెంచరీతో ఆదుకున్న రాహుల్.



భారత్, వెస్టిండీస్ మధ్య మూడో వన్డేలో టీమిండియా భారీ స్కోరు చేసింది. న్యూచండీగఢ్‌లోని పీసీఏ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియంలో టాస్ గెలిచిన భారత్ తొలుత బ్యాటింగ్ చేసింది. ఆరంభంలోనే రెండు వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది. కెప్టెన్ శుభ్‌మన్ గిల్ కేవలం ఒక పరుగు చేసి ఔట్ కాగా, విరాట్ కోహ్లీ ఖాతా తెరవకుండానే వెనుదిరిగాడు. జేడెన్ సీల్స్ వరుస బంతుల్లో ఇద్దరినీ పెవిలియన్‌కు పంపాడు. రెండు వికెట్లు త్వరగా పడటంతో భారత్‌పై ఒత్తిడి పెరిగింది. ఆ సమయంలో రోహిత్ శర్మ అద్భుతంగా బ్యాటింగ్ చేశాడు. రుతురాజ్ గైక్వాడ్‌తో కలిసి ఇన్నింగ్స్‌ను నిలబెట్టాడు. రోహిత్ 85 బంతుల్లో 92 పరుగులు చేశాడు. అతడి ఇన్నింగ్స్‌లో 10 ఫోర్లు, 3 సిక్సర్లు ఉన్నాయి. సెంచరీకి చేరువైన సమయంలో కీమో పాల్ బౌలింగ్‌లో రోహిత్ ఔట్ అయ్యాడు. రుతురాజ్ కూడా 69 బంతుల్లో 57 పరుగులు చేసి జేడెన్ సీల్స్ బౌలింగ్‌లో పెవిలియన్ చేరాడు.కేఎల్ రాహుల్ విశ్వరూపంరాహుల్‌కు ఈ సిరీస్‌లో ఇదే తొలి బ్యాటింగ్ అవకాశం. వచ్చిన అవకాశాన్ని అతడు పూర్తిగా సద్వినియోగం చేసుకున్నాడు. ఆరంభంలో జాగ్రత్తగా ఆడిన రాహుల్ క్రమంగా గేర్ మార్చాడు. 41 బంతుల్లో హాఫ్ సెంచరీ పూర్తి చేశాడు. ఆ తర్వాత బౌండరీలతో స్కోరును వేగంగా పెంచాడు. కేవలం 80 బంతుల్లోనే వన్డే కెరీర్‌లో 9వ సెంచరీ నమోదు చేశాడు. చివరకు 87 బంతుల్లో 129 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. అతడి ఇన్నింగ్స్‌లో 9 ఫోర్లు, 3 సిక్సర్లు ఉన్నాయి.చి వర్లో నమన్ ధీర్, కంబోజ్‌ొరుపులురాహుల్‌కు నమన్ ధీర్ నుంచి మంచి సహకారం లభించింది. నమన్ధీర్ 21 బంతుల్లో 30 పరుగులు చేశాడు. తర్వాత నితీశ్ కుమార్ రెడ్డి 9 పరుగులకే ఔట్ అయ్యాడు. అన్షుల్ కంబోజ్ 9 బంతుల్లో 17 పరుగులు చేసి వేగంగా పరుగులు జోడించాడు. దీంతో భారత్ చివరి ఓవర్లలో స్కోరు వేగాన్ని పెంచింది.

# స్టాక్ మార్కెట్లలో జియో సునామీ.. ఐపీఓకు డేట్ ఖరారు..! ఎప్పుడంటే..?




భారత టెలికాం రంగంలో గణనీయమైన మార్పులు తీసుకొచ్చిన జియో ప్లాట్‌ఫామ్స్.. ఇప్పుడు దేశీయ స్టాక్ మార్కెట్‌లో ఒక మైలురాయిని సృష్టించడానికి సన్నద్ధమవుతోంది. దేశంలోనే అతిపెద్ద ఇనిషియల్ పబ్లిక్ ఆఫరింగ్ (ఞూూ)తో మార్కెట్లోకి ప్రవేశించడానికి రంగం సిద్ధమైంది. ఈ మెగా ఆఫరింగ్ ద్వారా జియో సుమారు రూ. 37,700 కోట్ల (3.8 బిలియన్ డాలర్లు) భారీ నిధులను సమీకరించాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఇది గతంలో 2024లో హ్యుందాయ్ మోటార్ ఇండియా జారీ చేసిన రూ. 27,870 కోట్ల ఞూూ రికార్డును అధిగమించనుంది.

జియో ప్లాట్‌ఫామ్స్ తన డ్రాఫ్ట్ రెడ్ హెర్రింగ్ ప్రాస్పెక్టస్‌ను 2026 జూన్ 19న సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా (ూజుదీ×)కి దాఖలు చేసింది. దీనికి సంబంధించి 2026 ఆగస్టు 28న సెబీ ఆమోదం తెలిపింది. ఈ ప్రతిపాదిత ఞూూ పూర్తిగా 100 శాతం బుక్-బిల్ట్ ఫ్రెష్ ఇష్యూ రూపంలో రానుంది.ఒక్కో ఈక్విటీ షేర్ ఫేస్ వాల్యూ రూ. 10గా నిర్ణయించారు. అక్టోబర్ 21న సబ్‌స్క్రిప్షన్ కోసం తెరుచుకునే అవకాశం ఉండగా.. ఇష్యూ అక్టోబర్ 23 వరకు కొనసాగనుంది. అక్టోబర్ 28న ఎక్స్ఛేంజీల్లో లిస్టింగ్ అయ్యే అవకాశముందని తెలుస్తోంది. కంపెనీ గరిష్ఠంగా 27 కోట్ల షేర్లను మార్కెట్‌లోకి జారీ చేయనుంది. ప్రస్తుతం ఈ ఇష్యూలో ఎలాంటి ఆఫర్ ఫర్ సేల్ (ూఖీూ) అంశం లేదు. ఇష్యూ తర్వాత కంపెనీ చెల్లించే ఈక్విటీ మూలధనంలో ఈ 27 కోట్ల షేర్లు 2.9% వాటాను సూచిస్తాయి. జియో ప్లాట్‌ఫామ్స్ వ్యాపారాన్ని రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ ప్రమోట్ చేస్తోంది. 2026 మార్చి 30 నాటికి జియో ప్లాట్‌ఫామ్స్‌లో ఆ సంస్థకు 66.43 శాతం వాటా ఉంది. మిగిలిన యాజమాన్యాన్ని వివిధ ఆర్థిక, వ్యూహాత్మక ఇన్వెస్టర్లు, ఇతర వాటాదారులు కలిగి ఉన్నారు.

ఈ కొత్త షేర్లను బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ (దీూజు)తో పాటు నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ (చీూజు) రెండింటిలోనూ అధికారికంగా లిస్ట్ చేయనున్నారు. ఈ భారీ ఇష్యూ నిర్వహణ కోసం ఖఫీఱఅ టెక్నాలజీస్ లిమిటెడ్‌ను అధికారిక రిజిస్ట్రార్‌గా నియమించారు.

ఈ ఆఫరింగ్‌ను విజయవంతం చేయడానికి 19 మంది సభ్యులతో కూడిన పెద్ద బుక్ రన్నింగ్ లీడ్ మేనేజర్ల బృందాన్ని ఏర్పాటు చేశారు. టెలికాం రంగంలో దూసుకుపోతున్న ఈ కంపెనీ రాబోయే రోజుల్లో కొత్త టెక్నాలజీలను తీసుకురావడానికి సిద్ధమవుతోంది. 5+ సేవలను మరింత విస్తృతం చేయడానికి, అలాగే‌ూ× ఆధారిత సేవలను అందించడానికి ఈ నిధులు గణనీయంగా సహాయపడతాయి.

# : కప్పు కొట్టేశాం.. పెద్దల ఆశీర్వాదం తీసుకున్నాం.. వైభవ్ సూర్యవంశీ సంస్కారం చూశారా ?




జపాన్‌లోని ఐచి-నగోయా వేదికగా జరిగిన ఆసియా క్రీడల్లో భారత యువ జట్టు అద్భుత ప్రదర్శన కనబరిచింది. ఫైనల్ పోరులో చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్‌తో తలపడిన టీమిండియా కుర్రాళ్లు అసాధారణ పోరాట పటిమను కనబరిచారు. బ్యాటింగ్‌లో హోరాహోరీగా సాగిన ఈ మ్యాచ్‌లో భారత్ నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 211 పరుగుల భారీ స్కోరును నమోదు చేసింది. ఛేదనలో పాకిస్థాన్ జట్టు కూడా గట్టి పోటీనిచ్చింది. నిర్ణీత ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి 192 పరుగులు మాత్రమే చేయగలిగింది. చివరి వరకు నరాలు తెగే ఉత్కంఠ మధ్య సాగిన ఈ పోరులో భారత బౌలర్లు, ఫీల్డర్లు ఒత్తిడిని జయించి 19 పరుగుల తేడాతో అపురూప విజయాన్ని నమోదు చేశారు. ఈ విజయంతో భారత్ ఖాతాలో మరో ప్రతిష్టాత్మక స్వర్ణ పతకం చేరింది.అబ్బురపరిచిన వైభవ్ సూర్యవంశీగెలుపు ఆనందంలో మునిగిపోయిన భారత ఆటగాళ్లకు పతక ప్రదానోత్సవ వేడుక అత్యంత భావోద్వేగ క్షణంగా నిలిచింది. ఈ వేడుకలో పాల్గొన్న అంతర్జాతీయ క్రికెట్ మండలి ఐసీసీ ఛైర్మన్ జై షా భారత జట్టు సభ్యులను అభినందించారు. ప్రతి ఆటగాడిని పేరు పేరునా పలకరిస్తూ వారి ప్రదర్శనను ప్రశంసించారు. ఈ క్రమంలోనే యువ క్రికెటర్ వైభవ్ సూర్యవంశీ జై షా వద్దకు రాగానే, పెద్దలపట్ల గౌరవాన్ని చాటే భారతీయ సాంప్రదాయాన్ని పాటిస్తూ ఆయన పాదాలకు నమస్కరించారు. ఈ హృదయపూర్వక దృశ్యం అక్కడున్న అందరి దృష్టిని ఆకర్షించింది. మైదానంలో దూకుడుగా ఆడే ఈ కుర్రాడు మైదానం వెలుపల చూపిన వినయవిధేయతలు సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అయ్యాయి.ఈ టోర్నమెంట్ అంతటా భారత యువ ఆటగాళ్ళు అద్భుతమైన ప్రతిభను కనబరిచారు. ఒత్తిడిని జయించి ఆడే తత్వంతో పాటు, క్రీడా స్ఫూర్తిని చాటుతూ ఈ కుర్రాళ్ళు దేశం గర్వపడేలా చేశారు. పాకిస్థాన్‌తో జరిగిన తుది పోరులో బ్యాటర్లు భారీ స్కోరు సాధించడమే కాకుండా, కీలక సమయాల్లో బౌలర్లు రాణించి మ్యాచ్‌ను మలుపు తిప్పారు. ఆసియా వేదికపై త్రివర్ణ పతాకం రెపరెపలాడేలా చేసిన ఈ విజయం భవిష్యత్తు తరాలకు ఒక గొప్ప స్ఫూర్తిగా నిలుస్తుందనడంలో సందేహం లేదు.పసిడి పతకం గెలిచిన ఆనందం ఒకవైపు ఉంటే, పతక ప్రదాన వేదికపై జరిగిన ఈ వినయపూర్వక సంఘటన మరోవైపు దేశవ్యాప్తంగా ప్రశంసలు అందుకుంటోంది. క్రీడల్లో గెలుపు ఎంత ముఖ్యమో, పెద్దలపట్ల గౌరవం కూడా అంతే ముఖ్యమని వైభవ్ సూర్యవంశీ నిరూపించారు. ఈ అపురూప క్షణాలు భారత క్రికెట్ అభిమానుల గుండెల్లో చిరకాలం నిలిచిపోతాయి.

# డీమార్ట్‌లో తెలివిగా షాపింగ్ చేయడం ఎలా..?




ఈ చిట్కాలు పాటిస్తే భారీ లాభం పొందొచ్చు..

డీమార్ట్.. ఈ పేరు తెలియనివారు దాదాపుగా ఎవరూ ఉండరు. దేశవ్యాప్తంగా బాగా పాపులర్ అయిన రిటైల్ చైన్ బ్రాండ్ ఇది. తక్కువ ధరకే కిరాణా సరుకులు, ఎలక్ట్రానిక్ వస్తువుల నుంచి దుస్తుల వరకు ప్రతీది ఇక్కడ కొనుగోలు చేయవచ్చు. ఒక్కసారి షాపింగ్‌కు వెళ్తే చాలు.. ఇంట్లోకి అవసరమైన ప్రతీ వస్తువు ఇక్కడ లభిస్తుంది. హోల్‌సేల్ ధరలకే వస్తువులు లభించడమే కాకుండా అనేక ఆఫర్లు, డిస్కౌంట్లు అందుబాటులో ఉంటాయి. ఒకటి కొంటే ఒకటి ఉచితం, 50 శాతం డిస్కౌంట్ వంటి ఆఫర్లతో కస్టమర్లను డీమార్ట్ ఎప్పుడూ ఆకట్టుకుంటూ ఉంటుంది. దీంతో ఎక్కువమంది డీమార్ట్‌లో షాపింగ్ చేయడానికి ఇష్టపడుతూ ఉంటారు. అయితే తెలివితో, కొన్ని చిట్కాలు పాటించడం వల్ల డీమార్ట్‌లో షాపింగ్ చేసేటప్పుడు భారీగా డబ్బులు ఆదా చేసుకోవచ్చు. అదెలా అనేది ఇక్కడ చూద్దాం.ఈ చిట్కాలు పాటిస్తే డబ్బులు ఆదా-ముందుగా ఏయే ప్రొడక్ట్స్‌పై ఆఫర్లు ఉన్నాయనేది చూడండి. కొన్ని వస్తువులపై ఆఫర్లు ఎక్కువగా ఉంటాయి. మీకు కావాల్సిన వస్తువుల్లో ఆఫర్లు ఉన్న ప్రొడక్ట్స్‌ను మందుగా కొనుగోలు చేయండి.

-- పాడవని వస్తువులపై ఆఫర్లు ఉంటే పెద్ద మొత్తంలో ఒకేసారి కొనుగోలు చేయండి. దీని వల్ల మీకు డబ్బులు ఆదా అవుతాయి. ఎక్స్‌ఫరీ డేట్‌లను చెక్ చేసి ఒకేసారి కొనుగోలు చేయండి. బియ్యం, నూనె, పప్పులు వంటివి ఎక్కువ రోజులపాటు పాడవ్వకుండా ఉంటాయి. వాటిని చిన్న ప్యాక్‌లు కాకుండా పెద్ద ప్యాక్‌లు కొనుగోలు చేయడం వల్ల డబ్బులు ఆదా అవుతాయి.

-డీమార్ట్‌కు వెళ్లేటప్పుడు ఒకేసారి షాపింగ్ లిస్ట్ తయారు చేసుకోండి. ఏయే వస్తువులు కొనాలనేది ముందే రాసుకోవడం వల్ల అనవసరైన వస్తువులు కొనకుండా ఉంటారు. వేరే వస్తువులను చూసి ఆకర్షితులైనా.. అది అనవసరమనే భావనలో ఉండటం వల్ల కొనుగోలు చేయరు. దీని వల్ల సమయం కూడా ఆదా అవుతుంది. ముందే లిస్ట్ ప్లాన్ చేసుకోవడం వల్ల ఎంత బడ్జెట్ అవుతుందనేది ఒక అంచనా వేసుకోవచ్చు.-వీకెండ్స్‌లో కాకుండా రద్దీ తక్కువగా ఉండే రోజుల్లో డీమార్ట్‌ను సందర్శించండి. నెల ప్రారంభంలో ఉద్యోగులకు జీతాలు వస్తాయి గనుక డీమార్ట్‌లో రద్దీ ఎక్కువగా ఉంటుంది. దీంతో తొలివారంలో వెళ్లకపోవడం మంచిది. సోమవారం, మంగళవారాల్లో రద్దీ తక్కువగా ఉంటుంది. ఆ రోజుల్లో వెళితే సౌకర్యవంతంగా షాపింగ్ చేసుకోవచ్చు-డీమార్ట్ సొంత బ్రాండ్ ఉత్పత్తులపై దృష్టి పెట్టండి. వీటి ధరలు మరింత తక్కువగా ఉంటాయి. అలాగే గడువు తేదీ ముగుస్తున్న వస్తువులపై భారీ తగ్గింపులను డీమార్ట్ అందిస్తోంది. దీంతో అలాంటి వస్తువుల గురించి ఒకసారి చెక్ చేయండి.

# 351 పరుగులు చేసినా ఓటమి.. ఆ నిర్ణయమే టీమిండియా కొంపముంచిదా..?




వెస్టిండీస్‌తో మ్యాచ్‌లో టీమిండియా 351 పరుగులు చేయడం చూసినప్పుడు విజయం దాదాపు ఖాయమనే పరిస్థితి కనిపించింది. భారీ స్కోరు ఉన్నా దానిని కాపాడుకోవడంలో భారత బౌలర్లు విఫలమయ్యారు. వెస్టిండీస్ బ్యాటర్లను ఒత్తిడిలోకి తీసుకురావాల్సిన సమయంలో బౌలింగ్ విభాగం ఆశించిన స్థాయిలో ప్రభావం చూపలేకపోయింది. అనుభవ లేమి, డ్యూ ప్రభావం, బ్యాటింగ్‌కు అనుకూలంగా ఉన్న పిచ్ పరిస్థితులు భారత బౌలర్ల పనిని మరింత కష్టతరం చేశాయి. చివరి దశలో తీసుకున్న బౌలింగ్ నిర్ణయం కూడా మ్యాచ్‌పై ప్రభావం చూపింది.351 పరుగులు చేసినా డిఫెండ్ చేసుకోలేకపోవడం టీమిండియాకు ప్రధాన సమస్యగా మారింది. భారీ లక్ష్యాన్ని కాపాడుకోవాలంటే కీలక దశల్లో వికెట్లు తీయాల్సి ఉంటుంది. కానీ వెస్టిండీస్ బ్యాటర్లు భారత బౌలింగ్‌పై ఆధిపత్యం ప్రదర్శించారు.డ్యూ ప్రభావం కూడా బౌలర్లకు ఇబ్బందులు తెచ్చింది. పిచ్ బ్యాటింగ్‌కు అనుకూలంగా ఉండటంతో పరుగులు నియంత్రించడం మరింత కష్టమైంది. ఈ పరిస్థితుల్లో బౌలింగ్ అనుభవం కీలకంగా మారింది. భారత బౌలింగ్ విభాగంలో ఆ అనుభవం కొంత తక్కువగా కనిపించింది.మ్యాచ్ చివరి దశలో తీసుకున్న నిర్ణయం కూడా చర్చకు వచ్చింది. సిరాజ్ )కు బదులుగా బ్రార్ (దీఱ్ఖీ), కాంబోజ్ లకు బౌలింగ్ బాధ్యతలు ఇవ్వడం టీమిండియాకు ప్రతికూలంగా మారింది. ఈ దశలో వారు భారీగా పరుగులు సమర్పించడంతో వెస్టిం డీస్ లక్ష్యానికి చేరువైంది. మరోవైపు వెస్టిండీస్ కెప్టెన్ హోప్ ( అద్భుతంగా ఆడి మ్యాచ్‌ను తమ జట్టు వైపు తిప్పారు. భారత బౌలర్లపై ఒత్తిడి పెరిగిన సమయంలో అతని ఆటతీరు కీలకంగా మారింది. ఫలితంగా 351 పరుగుల భారీ స్కోరు కూడా టీమిండియాకు విజయాన్ని అందించలేకపోయింది.ఈ మ్యాచ్‌లో భారత ఓటమికి ఒక్క కారణాన్ని మాత్రమే చెప్పలేం. బౌలింగ్ అనుభవం, డ్యూ ప్రభావం, పిచ్ స్వభావం, చివరి దశలో బౌలర్ల ఎంపిక ఇలా అన్నీ కలిసి ఫలితాన్ని మార్చాయి.

# ఇంట్లోనే ఎస్‌బీఐ ఈకేవైసీ చేసుకోవడం ఎలా? ఈ లింక్‌లను మాత్రం క్లిక్ చేయొద్దు




ఎస్‌బీఐ ఖాతాదారులు తమ ఖ్జ (ఖఅశీష్‌శీబతీ జబర్‌శీఎవతీ) వివరాలను ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేసుకోవడం అవసరం. ప్రస్తుతం ఉన్న ఖాతాకు =వ-ఖ్జ అవసరమైతే, బ్యాంక్ బ్రాంచ్‌కు వెళ్లకుండానే అధికారిక ఆన్‌లైన్ మార్గాల్లో ప్రక్రియను పూర్తి చేసే అవకాశం ఉంటుంది. అయితే కేవైసీ పేరుతో వచ్చే నకిలీ ూమీూలు, వాట్సాప్ మెసేజ్‌ల విషయంలో ఖాతాదారులు అప్రమత్తంగా ఉండాలి. తెలియని లింకులపై క్లిక్ చేయకుండా స్వయంగా ఎస్‌బీఐ అధికారిక యాప్ లేదా వెబ్‌సైట్‌ను మాత్రమే ఉపయోగించడం సురక్షితమని ఎస్‌బీఐ సూచిస్తోందిఒక కుటుంబంలో ఒకటి కంటే ఎక్కువ రేషన్ కార్డులు ఉండవచ్చా?11న స్కూళ్లు, ప్రభుత్వ కార్యాలయాలకు సెలవు.. కారణం కొత్త ఇల్లు నిర్మించేటప్పుడు పునాది లెవల్ వరకు ఎంత ఖర్చు ?

ఆండ్రాయిడ్ లోగో ఆకుపచ్చ రోబోట్‌లా ఎందుకు ఉంటుంది?

ఎంచుకోండి: అందుబాటులో ఉన్న ఆప్షన్లలో కేవైసీ అప్‌డేట్ కేవైసీ అనే ఆప్షన్‌ను ఎంచుకోండి.అవసరమైన వివరాలు ఇవ్వండి: అవసరమైతే మీను నమోదు చేసి, స్క్రీన్‌పై కనిపించే కేవైసీ వివరాలను పరిశీలించండి. మార్పులు ఉంటే వాటిని అప్‌డేట్ చేయాలి.అవసరమైన పత్రాలు సమర్పించండి: మీ కేవైసీలో ఏ వివరాలను మార్చుతున్నారనే దానిపై ఆధారపడి సంబంధిత పత్రాలను సమర్పించాల్సి రావచ్చు. ధృవీకరించండి: వివరాలను పరిశీలించిన తర్వాత రిక్వెస్ట్‌ను సబ్మిట్ చేసి, రిజిస్టర్డ్ మొబైల్ నంబర్‌కు వచ్చే ూూతో వెరిఫికేషన్ పూర్తి చేయాలి.

ఎస్‌బీఐ పరిశీలన తర్వాత కేవైసీ అప్‌డేట్: మీరు సమర్పించిన వివరాలను బ్యాంక్ పరిశీలించిన తర్వాత ఖ్జ రికార్డుల్లో అప్‌డేట్ చేస్తుంది.కొన్ని సందర్భాల్లో ఎస్‌బీఐ అధికారిక కేవైసీ అప్‌డేట్ సదుపాయం ద్వారా కూడా మీ వివరాలను గుర్తించి కేవైసీ ప్రక్రియను కొనసాగించవచ్చు. ఇందులో పుట్టిన తేదీ, పాన్, సీఐఎఫ్ నంబర్ లేదా అకౌంట్ నంబర్ వంటి వివరాలతో గుర్తింపు ప్రక్రియ ఉండవచ్చు.ఇంటర్నెట్ బ్యాంకింగ్ ద్వారా..ఎస్‌బీఐ ఇంటర్నెట్ బ్యాంకింగ్‌ను ఉపయోగించే రిటైల్ కస్టమర్లు అధికారిక ఇంటర్నెట్ బ్యాంకింగ్ పోర్టల్‌లోకి లాగిన్ అయి ఖ్జ లేదా ఖ్జ ఖజూస్ఖ్వకు సంబంధించిన ఆప్షన్ కోసం చూడవచ్చు. సాధారణంగా కేవైసీ కోసం అడిగే పత్రాలను సబ్మిట్ చేయాల్సి ఉంటుంది.:ఏ వివరాలను అప్‌డేట్ చేస్తున్నారనే దానిపై పత్రాల అవసరం ఆధారపడి ఉంటుంది. పత్రాల్లో పాస్‌పోర్ట్, ఓటర్ డ్రైవింగ్ లైసెన్స్ వంటి అధికారిక పత్రాలు ఉన్నాయి.మోసాల విషయంలో జాగ్రత్త:మీకు వంటి మెసేజ్‌లు లేదా ద్వారా వచ్చినా ఎట్టి పరిస్థితుల్లో స్పందించవద్దని ఎస్‌బీఐ హెచ్చరిస్తోంది. అలాగే తెలియని లింక్‌పై క్లిక్ చేయవద్దు. ఆ లింక్ ద్వారా మీ లాగిన్ వివరాలు, ూూ, కార్డు వివరాలు లేదా ఇతర బ్యాంకింగ్ సమాచారం దొంగిలించే అవకాశం ఉంటుంది.

# అతనితో పని చేయడం, స్క్రీన్ షేర్ చేసుకోవడం ఎంతో ప్రత్యేకం



కథ ఎంత ముఖ్యమో.. ఆ కథలో భాగమయ్యే నటీనటులు, సాంకేతిక నిపుణులు కూడా అంతే ముఖ్యమని అంటున్నారు కథానాయిక మాళవిక మోహనన్. విభిన్నమైన కథలను ఎంచుకుంటూ దక్షిణాది సినిమాలతో పాటు హిందీ చిత్రసీమలోనూ తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకునేందుకు ఆమె ప్రయత్నిస్తున్నారు. ఇటీవల 'సర్దార్ 2'తో ప్రేక్షకుల ముందుకొచ్చిన ఈ భామ.. ప్రస్తుతం విజయ్ సేతుపతితో కలిసి నటించిన 'పాకెట్ నోవెల్' కోసం ఎదురుచూస్తున్నారు. ఈ సినిమా ప్రయాణాన్ని గుర్తు చేసుకుంటూ మాళవిక మోహనన్ సోషల్ మీడియాలో ఓ ఆసక్తికరమైన పోస్ట్ చేశారు. సినిమా షూటింగ్ అనేది కేవలం కెమెరా ముందు నటించడం మాత్రమే కాదని.. ఒక బృందంతో కలిసి నెలల తరబడి ప్రయాణించడం, వారితో ఎన్నో అనుభవాలను పంచుకోవడం కూడా అందులో భాగమేనని ఆమె పేర్కొన్నారు. కొన్ని సినిమాలు చేస్తున్న సమయంలో ఆ చిత్ర బృందమే ఒక ప్రత్యేకమైన ప్రపంచంలా మారిపోతుందని మాళవిక తెలిపారు. ఈ సినిమా ప్రయాణాన్ని గుర్తు చేసుకుంటూ మాళవిక మోహనన్ సోషల్ మీడియాలో ఓ ఆసక్తికరమైన పోస్ట్ చేశారు. సినిమా షూటింగ్ అనేది కేవలం కెమెరా ముందు నటించడం మాత్రమే కాదని.. ఒక బృందంతో కలిసి నెలల తరబడి ప్రయాణించడం, వారితో ఎన్నో అనుభవాలను పంచుకోవడం కూడా అందులో భాగమేనని ఆమె పేర్కొన్నారు. కొన్ని సినిమాలు చేస్తున్న సమయంలో ఆ చిత్ర బృందమే ఒక ప్రత్యేకమైన ప్రపంచంలా మారిపోతుందని మాళవిక తెలిపారు. పాకెట్ నోవెల్ కూడా తనకు అలాంటి అనుభూతినే ఇచ్చిందని చెప్పారు. ఈ సినిమాలో భాగం కావడం తన అదృష్టంగా భావిస్తున్నానని పేర్కొన్నారు. షూటింగ్ సమయంలో నటీనటులు, సాంకేతిక బృందం కలిసి ఎక్కువ సమయం గడుపుతారని.. రోజులో ఎన్నో గంటలు కలిసి పనిచేస్తూ ఒకరినొకరు అర్థం చేసుకుంటారని మాళవిక వివరించారు. ఈ క్రమంలోనే చిత్ర బృందంలోని వ్యక్తులు తెలియకుండానే కుటుంబ సభ్యుల్లా మారిపోతారని ఆమె అభిప్రాయపడ్డారు.పాకెట్ నోవెల్ కూడా తనకు అలాంటి అనుభూతినే ఇచ్చిందని చెప్పారు. ఈ సినిమాలో భాగం కావడం తన అదృష్టంగా భావిస్తున్నానని పేర్కొన్నారు. షూటింగ్ సమయంలో నటీనటులు, సాంకేతిక బృందం కలిసి ఎక్కువ సమయం గడుపుతారని.. రోజులో ఎన్నో గంటలు కలిసి పనిచేస్తూ ఒకరినొకరు అర్థం చేసుకుంటారని మాళవిక వివరించారు. ఈ క్రమంలోనే చిత్ర బృందంలోని వ్యక్తులు తెలియకుండానే కుటుంబ సభ్యుల్లా మారిపోతారని ఆమె అభిప్రాయపడ్డారు. 'పాకెట్ నోవెల్'లో విజయ్ సేతుపతితో కలిసి పనిచేయడం తనకు ఎంతో ప్రత్యేకమైన అనుభవమని మాళవిక మోహనన్ చెప్పుకొచ్చారు.

# ప్రముఖ దర్శకుడు సింగీతం శ్రీనివాస్ కన్నుమూత



భారతీయ చలనచిత్ర పరిశ్రమలో ప్రయోగాల మాంత్రికుడిగా పేరుగాంచిన ప్రముఖ దర్శకుడు సింగీతం శ్రీనివాసరావు (94) కన్నుమూశారు. గత కొంతకాలంగా వయోభారంతో బాధపడుతున్న ఆయన, చెన్నైలోని కావేరి ఆస్పత్రిలో తుదిశ్వాస విడిచారు. ఆయన మరణంతో సినీ ప్రపంచం దిగ్భ్రాంతికి గురైంది.సినీ ప్రస్థానం.. ప్రయోగాల బాటసింగీతం శ్రీనివాసరావు 1931 సెప్టెంబర్ 21న నెల్లూరు జిల్లా ఉదయగిరిలో జన్మించారు. కేవలం దర్శకుడిగానే కాకుండా రచయితగా, నిర్మాతగా, సంగీత దర్శకుడిగా, నటుడిగా బహుముఖ ప్రతిభను చాటుకున్నారు. తన సుదీర్ఘ సినీ ప్రయాణంలో ఎన్నో అద్భుతాలను సృష్టించిన ఆయన తెలుగుతో పాటు పలు ఇతర భాషల్లో కలిపి మొత్తం 60కి పైగా చిత్రాలకు దర్శకత్వం వహించారు.సినిమా రంగంలో విభిన్నమైన ప్రయోగాలు చేయడంలో ఆయన ఎప్పుడూ ముందుండేవారు. మాటలు (డైలాగులు) లేకుండా మూకీ తరహాలో ఆయన రూపొందించిన పుష్పక విమానం చిత్రం దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. అలాగే ఆదిత్య 369, భైరవద్వీపం, విచిత్ర సోదరులు, మయూరి, మైఖేల్ మదన కామరాజు, అపూర్వ సహోదరులు, సొమ్మొకడిది సోకొకడిది వంటి ఎన్నో చిరస్మరణీయ చిత్రాలను ప్రేక్షకులకు అందించారు.సింగీతం శ్రీనివాసరావు దర్శకత్వం వహించిన చివరి చిత్రం సింగ్ గీతం 94 ఏళ్ల వయసులో కూడా ఆయన దర్శకత్వ బాధ్యతలు చేపట్టి విమర్శకుల ప్రశంసలు అందుకున్నారు. చలనచిత్ర రంగానికి ఆయన చేసిన విశేష సేవలకు గాను రెండు జాతీయ పురస్కారాలు, 5 నంది అవార్డులతో పాటు పలు ఫిల్మ్‌ఫేర్ అవార్డులను ఆయన సొంతం చేసుకున్నారు. విలక్షణ దర్శకుడిగా భారతీయ తెరపై తనదైన చెరగని ముద్ర వేసిన సింగీతం శ్రీనివాసరావు మృతి సినీ పరిశ్రమకు తీరని లోటు.సినీ ప్రముఖుల సంతాపంసింగీతం శ్రీనివాస్ మృతిపై ప్రముఖ నటుడు జూనియర్ ఎన్టీఆర్ తీవ్ర విచారం వ్యక్తం చేశారు.. ఆయన ఇక లేరనే వార్త తనకు చాలా బాధాకలిగించిందన్నారు.

# మరీ ఎక్కువ అందంగా ఉందని సినిమాల్లో నుంచి తీసేశారు.



కేవలం అందంగా ఉన్నందుకే ఆమె అనేక సినిమాల నుండి తిరస్కరించబడింది. చాలా మంది దర్శకులు ఆమెను ఒక 'మెయిన్‌స్ట్రీమ్' నటిగా భావించి నిరాకరించారు. ఆమె మరెవరో కాదు బాలీవుడ్ నటి దియా మిర్జా. నటి దియా తండ్రి జర్మన్ , తల్లి బెంగాలీ. ఆమె తల్లి తన జర్మన్ తండ్రికి విడాకులు ఇచ్చి తిరిగి వివాహం చేసుకున్నారు. ఈ కారణంగా, దియా తన ఇంటిపేరుగా తల్లిదండ్రులిద్దరి ఇంటిపేర్లను ఉపయోగించరు.మాధవన్, రీమా సేన్ నటించిన తమిళ సూపర్ హిట్ చిత్రం 'మిన్నలే' హిందీ రీమేక్ 2001లో విడుదలైంది. 'రెహనా హై తేరే దిల్ మే' చిత్రంలో మాధవన్ సరసన నటించడం ద్వారా నటి దియా హిందీ చిత్రసీమలో కథానాయికగా అరంగేట్రం చేసింది. ఈ చిత్రంలో మాధవన్, దియాల మధ్య కెమిస్ట్రీ అభిమానులను ఆకట్టుకుని, సినిమాను విజయవంతం చేసింది.మాధవన్, రీమా సేన్ నటించిన తమిళ సూపర్ హిట్ చిత్రం 'మిన్నలే' హిందీ రీమేక్ 2001లో విడుదలైంది. 'రెహనా హై తేరే దిల్ మే' చిత్రంలో మాధవన్ సరసన నటించడం ద్వారా నటి దియా హిందీ చిత్రసీమలో కథానాయికగా అరంగేట్రం చేసింది. ఈ చిత్రంలో మాధవన్, దియాల మధ్య కెమిస్ట్రీ అభిమానులను ఆకట్టుకుని, సినిమాను విజయవంతం చేసింది.తొలి చిత్రంలోనే దియా అందం, నటన గురించి చర్చ జరిగింది. అయినప్పటికీ, ఈ నటి అనేక తిరస్కరణలను ఎదుర్కొంది. నటి దియా మీర్జా మంచి కథలతో కూడిన అర్థవంతమైన చిత్రాలలో నటించడానికి చాలా ఆసక్తి చూపింది. కానీ, ఆమె చాలా అందంగా ఉన్నందున ఆ పాత్రకు సరిపోదని చెబుతూ చిత్ర దర్శకులు ఆమెను తిరస్కరించారు. ఈ విషయాన్ని స్వయంగా బయటపెట్టింది. తొలి చిత్రంలోనే దియా అందం, నటన గురించి చర్చ జరిగింది. అయినప్పటికీ, ఈ నటి అనేక తిరస్కరణలను ఎదుర్కొంది. నటి దియా మీర్జా మంచి కథలతో కూడిన అర్థవంతమైన చిత్రాలలో నటించడానికి చాలా ఆసక్తి చూపింది. కానీ, ఆమె చాలా అందంగా ఉన్నందున ఆ పాత్రకు సరిపోదని చెబుతూ చిత్ర దర్శకులు ఆమెను తిరస్కరించారు. ఈ విషయాన్ని స్వయంగా బయటపెట్టింది.



# శ్రీకాంత్, ఊహల ప్రేమకథ ఎలా మొదలయ్యిందో తెలుసా..

నటుడు శ్రీకాంత్ మేక, తన వ్యక్తిగత జీవితం, సినీ ప్రస్థానంపై గతంలో ఓ ఇంటర్వ్యూలో అనేక ఆసక్తికర విషయాలు వెల్లడించారు. ప్రేమ, పెళ్లి గురించి మాట్లాడుతూ, ప్రేమకు నిర్వచనం అండర్‌స్టాండింగ్ అని స్పష్టం చేశారు. కేవలం ఆకర్షణతో కూడిన ప్రేమ శాశ్వతం కాదని, నమ్మకం, పరస్పర అవగాహన బంధాన్ని బలపరుస్తాయని ఆయన వివరించారు. తన సతీమణి ఊహతో ప్రేమ వివాహం చేసుకోవడానికి గల కారణాలను పంచుకున్నారు. ఇద్దరూ కలిసి నాలుగు సినిమాలు చేయగా, ఊహ మెంటాలిటీ, ఆమె సాఫ్ట్ నేచర్ తనకు బాగా నచ్చాయని, తనలో కనిపించిన ఆ లక్షణాలే ఆమె పట్ల ప్రేమకు దారితీశాయని చెప్పారు. శ్రీకాంత్ తన వంటల అభిరుచి గురించి మాట్లాడారు. అప్పుడప్పుడు ఇంట్లో వంటగదిలోకి వెళ్తుంటారా అని అడగ్గా, ఇంట్లో కాదు కానీ, తన స్వగ్రామం కర్ణాటకలోని గంగావతిలో స్నేహితులతో కలిసి వంటలు చేస్తుంటానని తెలిపారు. అక్కడ తమకు ఒక హౌస్ ఉందని, స్నేహితులతో వెళ్లినప్పుడు బయట నుంచి తెప్పించుకోవడం కాకుండా, స్వయంగా వంట కార్యక్రమాలు పెట్టుకుంటామని చెప్పారు. పప్పుచారు, చికెన్ వంటివి కూడా వండుతానని, తన భార్య ఊహకు ఫోన్ చేసి వంట పద్ధతులు కనుక్కుంటానని సరదాగా వెల్లడించారు.తన సినీ కెరీర్ గురించి మాట్లాడుతూ, తనకు బాగా నచ్చిన దర్శకులలో కె. రాఘవేంద్ర రావు, కృష్ణవంశీ ముందుంటారని చెప్పారు. ఈవీవీ సత్యనారాయణ, కృష్ణారెడ్డి, విశ్వనాథ్ అందరూ ఇష్టమే అయినా, కృష్ణవంశీతో తనకు ఎక్కువ ఫ్రెండ్షిప్ ఉందని, "ఒరే ఒరే" అనుకునేంత చనువు ఉందని తెలిపారు. తనతో నటించిన హీరోయిన్స్‌లో సౌందర్య తనకు బాగా సూట్ అయ్యారని అభిప్రాయపడ్డారు.

# ఇలా నిలదొక్కుకోవడం అంటే మామూలు విషయం కాదు



అంతేకాకుండా, ఉదయభాను తన తండ్రి గొప్ప వారసత్వం గురించి అనేక విషయాలు పంచుకున్నారు. తన తండ్రి కలం పేరు కూడా ఉదయభాను అని, ఆయన కోహెడ్‌లో విగ్రహం ఉన్న గొప్ప వ్యక్తి అని తెలిపారు. ఒక వ్యక్తికి ఇన్ని సంవత్సరాల తర్వాత కూడా ఊర్లో విగ్రహం పెట్టడం అసాధ్యమని, ఇది తన తండ్రి గొప్పతనాన్ని తెలియజేస్తుందని ఉదయభాను అన్నారు. తన తండ్రి రాసిన కవితలన్నీ బయటకు వచ్చి ఉంటే బాగుండేదని, అయితే తాను చిన్నప్పుడే నాన్నకి దూరమవడం వల్ల వాటిని భద్రపరచలేకపోయామని ఆవేదన వ్యక్తం చేశారు. తన తండ్రి కవితలు విప్లవాత్మకంగా ఉండేవని, అప్పటి పెత్తనం, దొరల మీద ఆయన కవితలు రాసేవారని, ఊరంతా కూర్చొని ఆయన కథలు వినేదని ఊరి ప్రజలు తనకు చెప్పేవారని గుర్తు చేసుకున్నారు.తన తండ్రి గురించి ఒక జ్ఞాపకాన్ని కూడా ఉదయభాను పంచుకున్నారు. ఒక బాపు, రాములు మామ అని పిలవమనే వ్యక్తి, ఒకరోజు తమ ఇంటికి వచ్చి, చిన్నపిల్ల అయిన ఉదయభాను కాళ్ళు పట్టుకొని ముద్దు పెట్టుకున్నాడని, ఆమె వేలును తన తండ్రి వేలితో పోల్చుకొని "నాన్న కాళ్ళు, నాన్న కాళ్ళు" అని ఏడ్చాడని తెలిపారు. ఇది తన తండ్రి పట్ల ప్రజలకు ఉన్న ఆదరాభిమానాలకు నిదర్శనమని పేర్కొన్నారు. తన తండ్రి దాదాపు 150 ఎకరాల భూమిని గ్రామానికి దానం చేశారని, ఆయన ఒక జమీందారని ఊరి ప్రజలు చెప్పేవారని ఉదయభాను వెల్లడించారు. ఆయనకు ఉన్న భావజాలమే ఆ దానానికి కారణమని, అయితే తమ కుటుంబం ఆ ఆస్తి నుంచి ఒక్క చిల్లిగవ్వ కూడా తీసుకోలేదని ఉదయభాను స్పష్టం చేశారు.

# సింగర్స్ లేరని ఆ సినిమాలో పాట పాడిన త్రివిక్రమ్..



దర్శకుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ దర్శకత్వంలో హీరో వెంకటేశ్ నటిస్తున్న లేటెస్ట్ మూవీ ఆదర్శ కుటుంబం. ఈ చిత్రాన్ని త్వరలోనే అడియన్స్ ముందుకు తీసుకురాబోతున్నారు. ఈ క్రమంలోనే ఈ చిత్రం ప్రమోషన్లలో పాల్గొంటున్న త్రివిక్రమ్ ఇటీవల ఓ ఇంటర్వ్యూలో ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. తన కెరీర్‌లో అరుదైన గాయకుడిగా మారిన సంఘటనలను, అలాగే తన వ్యక్తిగత అభిప్రాయాలను ఈ ఇంటర్వ్యూలో పంచుకున్నారు. ఆయన దర్శకత్వం వహించిన నువ్వే నువ్వే చిత్రంలోని "కంప్యూటర్స్, ఆర్ట్స్, సైన్స్" పాట ప్రారంభ కోరస్‌ను తానే పాడినట్లు వెల్లడించారు. ఈ పాట రికార్డింగ్ సమయంలో రాత్రి బాగా పొద్దుపోవడంతో, గాయకులు ఎవరూ అందుబాటులో లేరు. మరుసటి రోజు చిత్ర యూనిట్ ఊటీలో షూటింగ్‌కు బయలుదేరాల్సి ఉండటంతో సమయం తక్కువగా ఉండేది. అప్పటి పరిస్థితులలో నేరుగా రికార్డింగ్ చేసుకునే సాంకేతికత కూడా అందుబాటులో లేకపోవడం వల్ల, సంగీత దర్శకుడు కోటితో కలిసి త్రివిక్రమ్ స్వయంగా ఆ పాటలోని కొన్ని లైన్లను ఆలపించారు. "పాపంరో పాపాయిరో" వంటి నాలుగు లైన్ల లిరిక్స్ మాత్రమే తాను పాడానని, "కంప్యూటర్స్, ఆర్ట్స్, సైన్స్" పాటలోని ప్రధాన భాగాన్ని మాత్రం గాయకులే పాడారని త్రివిక్రమ్ స్పష్టం చేశారు. ఈ సంఘటన ఆయన సినీ కెరీర్‌లో ఒక ఆసక్తికరమైన జ్ఞాపకంగా నిలిచిపోయింది.నువ్వే నువ్వేలో కోరస్ పాడిన తర్వాత, త్రివిక్రమ్ గురు చిత్రంలో ఒక పూర్తి పాటను పాడి ప్రేక్షకులను ఆశ్చర్యపరిచారు. ఆయన తన గాన ప్రయాణాన్ని గురించి మరింత వివరించారు. నటుడు వెంకటేష్ కూడా ఇటీవల పాటలు పాడి పెద్ద హిట్ అందుకున్నారని, గతంలో ఒక ఈవెంట్లో తాను పాడతానన్నా కూడా అవకాశం ఇవ్వలేదని త్రివిక్రమ్ సరదాగా గుర్తు చేసుకున్నారు. జనవరి 12న విడుదల కానున్న ఒక చిత్రంలో మళ్లీ పాట పాడతారా అని అడగగా, దాని గురించి ఇంకా ఏమీ అనుకోలేదని, దర్శకుడు అనిల్‌ని కనుక్కుంటానని చెప్పారు.